RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 | సంచిక :25 | గుంటూరు | గురువారం, మే 29, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

# నా బలం, బలగం తెదేపా





**నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: చంద్రబాబు**


**దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తా**

**కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం**

**హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం.**

**కడప**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు శక్తిమేర పార్టీని సమర్థంగా నడిపానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నా బలం, బలగం.. టీడీపీ నాయకులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఇంతవరకు జరిగిన అన్ని మహానాడుల కంటే కడప మహానాడు ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ ఉంటుందని, రానున్న 40 ఏళ్లకు ప్రణాళికలు రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని తుదముట్టించిన పార్టీ టీడీపీ అన్నారు. గత ఐదేళ్లు ఏపీలో శాంతిభద్రతలు లేవని, వైసీపీ హయాంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయిని హత్య చేసి ఆ నింద మనపై మోపాలని చూశారని అయితే తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. తప్పు చేసిన వారిని ఎట్టిపరిస్థితిలోనూ వదిలిపెట్టేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం" అని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ - మిగతా3లో



## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం

- ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్
- మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు.

# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన



**టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ.**

**చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు**

**సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు**

**రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్టులు ఇద్దాం: వైఎస్ జగన్**

**రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది**

**తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు.**

**చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్**

**గుంటూరు**

తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంపై, ఆ పార్టీ అధినేత చంద్రబాబు పై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బుధవారం పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీలో బాబు సర్కార్ ఎన్నికల హామీల అమలును ప్రశ్నించారాయన. టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ. మహానాడు పెద్ద డ్రామా. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుంది?. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యలు చెప్పి, ఎక్కువ పరిష్కారాలు పొందిన వాళ్లు టీడీపీ వాళ్లే. ఎమ్మెల్యేలు వద్దన్నా.. వారికి మనం మంచి చేశాం. కానీ, - మిగతా3లో



## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు

- బద్వేల్-నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి కేంద్రం ఆమోదం
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.
- బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం
- 3,653 కోట్ల రూపాయలతో బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణ
- రత్లాం-వార్ధా మధ్య రైల్వే లైన్‌కు ఆమోదం



## ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు

- ఇంతకంటే సాక్ష్యం ఏంకావాలి
- ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయి
- జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతం
- పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయి

## కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!

- తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు
- కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్‌ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడి
- కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం



# అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

- రాజ్ కెసిరెడ్డిని ప్రశ్నించిన ఈడీ
- సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం.
- ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు



**విజయవాడ**

మద్యం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేశారు. ఇవాళ ఉదయం 10 నుంచి సాయత్రం 5గంటల వరకు ఈడీ అధికారులు జైల్లో రాజ్ కెసిరెడ్డి నుంచి సమాచారం రాబట్టారు. మద్యం కేసులో నగదు అక్రమ రవాణాపై కెసిరెడ్డిని - మిగతా3లో

# సంపాదకీయం

## ముందే రగిలిన ఎన్నికల వేడి

బీహార్ 18వ శాసనసభకు వచ్చే అక్టోబర్ -నవంబర్‌లో జరిగే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమై అప్పుడే రణభేరి మ్రోగించాయి. భారత్‌లో 13.1 కోట్ల జనాభాతో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో సామాజిక న్యాయం, కులాల ప్రభావం అధికం. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద స్థావరాల విధ్వంసానికి దాడులు జరిపిన తర్వాత నేరుగా బీహార్‌కు వచ్చి మధుబని బహిరంగసభలో ప్రసంగించారు. మళ్ళీ ఈ నెల 29-, 30వ తేదీలలో బీహార్‌లో పర్యటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. దీనిని శాసనసభ ఎన్నికలకు ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్న సంగతి స్పష్టమవుతోంది. ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కూడా శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సంప్రదాయంగా మద్దతు ఇచ్చే యాదవ, ముస్లిం వర్గాలనేగాక మహిళలు, వ్యాపారులు, అత్యంత వెనుకబడిన వర్గాలను మహా కూటమి వైపు ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల పాట్నాలో ఆర్‌జెడి ఇబిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అత్యంత వెనుకబడిన కులాల వారెవరూ బాగుపడలేదని, బాగుపడింది కుటుంబీకులే నిప్పులు చెరిగారు. ఇబిసిలు బాగుపడాలి అంటే మహాకూటమిని అధికారంలోకి తెచ్చి తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వక్తలు పిలుపు ఇచ్చా రు. ఇబిసిలకు భద్రత, గౌరవం, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నేరాల నుండి, నేరస్థుల నుండి రక్షణ కల్పిస్తామని, అవమా నించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ ఆటవిక పాలన సాగించారని, శాంతి భద్రతలు లేవనే విమర్శలను తిప్పికొడుతూ సామాజిక న్యాయం జరిగింది ఆర్‌జెడి పాలనలోనేనని తేజస్వి గుర్తుచేశారు. ఆర్‌జెడికి దూరంగా ఉన్న అగ్రవర్ణాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏప్రిల్ నెలాఖరున పాట్నాలో వైశ్యుల భారీ ర్యాలీ నిర్వహించారు. 16వ శతాబ్దినాటి వైశ్య ప్రముఖునైన భామాషా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి తేజస్వి వైశ్యులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైశ్యులు ఎంతో పరిశ్రమించి ఎన్నో సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బీహార్ పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని తేజస్వి కొనియాడారు. 2022 ఆగస్టు నుండి 2024 ఆగస్టు వరకు తాను బీహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ. 50 వేల కోట్ల కొత్త పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని తేజస్వి గుర్తు చేశారు. 2020 శాసన సభ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడిన బిసిలు అధికంగా ఉన్న 15 స్థానాలను ఆర్‌జెడి కోల్పోయింది. అందుకే సంప్రదాయ ఓటర్లు గాక ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటేనే విజయం సాధ్యమనే వాస్తవాన్ని గుర్తించి తేజస్వి ఇబిసిలు, అగ్రవర్ణాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల ఆర్‌జెడికి ఓటు బ్యాంకుగా ఉన్న యాదవ ముస్లిం వర్గాల్లో అసంతృప్తి రేగుతుందేమో నన్న ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అదీగాక తేజస్వి మొదట మహాకూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్ తదితర పార్టీల మధ్య ఈ అంశాలపైనేగాక సీట్ల పంపిణీలో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. బీహార్‌లో అంత బలం లేని కాంగ్రెస్ పార్టీ పట్టుపట్టి 70 స్థానాలు తీసుకుని వాటిలో కేవలం 19 స్థానాల్లో గెలుపొందిన ది. కాగా సిపిఐఎంఎల్ పార్టీ 19 స్థానాల్లో పోటీచేసి 12 స్థానాలు గెలిచి సత్తా చాటింది. ఒకప్పుడు బీహార్‌లో గణనీయంగా బలం కలిగిన సిపిఐ ప్రాభవం కోల్పోయినా 2 స్థానాలు, సిపిఎం 2 స్థానాలు, ఒక స్వతంత్రుడు గెలిచారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమిలో ఉండి 13 స్థానాలకు పోటీ చేసిన వికాస్ శీలు ఇన్సాన పార్టీ ఈసారి మహా కూటమిలో చేరినందున ఆ పార్టీకి నాలుగైదు స్థానాలు అయినా ఇవ్వక తప్పదు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలను 50కి తగ్గించు కోవాలని ఒప్పించడం తేజస్వికి సవాలే. 2020 ఎన్నికలలో బిజెపి, జెడియు పార్టీలు ఎన్‌డిఏగా పోటీ చేసి 125 స్థానాలు గెలిచి మళ్ళీ నితీశ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా కూటమి 110 స్థానాలు గెలవగా అందులో 144 స్థానాలకు పోటీ చేసిన ఆర్‌జెడి 75 స్థానాలు గెలిచి తేజస్వి ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎకు 37.26 శాతం ఓట్లు రాగా, మహా కూటమికి 37.23 శాతం ఓటు అంటే కేవలం 0.3 మాత్రమే తక్కువగా వచ్చాయి. బిజెపికి 19.46 శాతం, మజ్లిస్ పార్టీ ఉత్తర బీహార్ సీమాంచల్ ప్రాంతంలో పోటీ చేసి 5 స్థానాలు గెలిచి మహా కూటమిని దెబ్బతీసి ఎన్‌డిఏ గెలిచేలా చేసింది చిరాగ్ పా స్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ సొంతంగా 54 స్థానాల్లో బరిలోకి దిగి 25 స్థానాల్లో జెడియు గెలుపును దెబ్బతీసింది. జెడియును తగ్గించడానికి ఇది కమలనాథులు పన్నిన కుతంత్రం అనే విమర్శలు గమనార్హం. అందుకే జెడియు స్థానాలు 43కు తగ్గాయి. ఇన్నాళ్లూ దూరంగా ఉన్న నితీశ్ కుమారుడు నిశాంత్ ఇప్పుడు తన తండ్రికి ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని మోడీని కోరుతున్నారు. ఈసారి గెలిస్తే బిజెపికే ముఖ్యమంత్రి పదవి అని కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నితీశ్ కుమార్‌కు కేంద్రంలో పదవి ఇచ్చి బిజెపి నేతకు సిఎం పదవి ఇస్తారని అంటున్నారు. అది నిజం కాకపోతే 35 యేళ్ళ తేజస్వి కి, 73 యేళ్ల నితీశ్ కు పోటీ జరిగితే బీహార్ ప్రజలు ఎవరిని గెలిపిస్తారు అనేది ఆసక్తికరంగా ఉంది. బీహార్ సామాజిక స్వరూ పాన్ని పరిశీలిస్తే అగ్రవర్ణాలు 16 శాతం కాగా, బిసిలు 27 శాతం, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, దళితులు దాదాపు 20 శాతం, ముస్లింలు 17 శాతం, యాదవ్‌లు 14 శాతం ఉన్నారు. బీహార్‌లో నెలకు 6 వేల కంటే ఆదాయం గలవారు 34 శాతం ఉన్నారు. చంద్రగుప్తుడు, అశోకుడు యేలిన మౌర్యసామ్రాజ్య వైభవం, గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు వంటి మహాత్ములు జన్మించిన పుణ్యభూమి, ఒకప్పుడు నలందా వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యెంతో వైభవంగా విలసిల్లిన చారిత్రక భూమి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్ల గడిచినా ఇంకా వెనుకబడి ఉండటం విచారకరం. అపార మానవ వనరుల వినియోగానికి కులమత ,ప్రాంతీయ ధోరణులు లేకుండా అభివృద్ధే ఏకోన్ముఖంగా. సడిపే దక్షత గల నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం.

# హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్) లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రిలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించారు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవారు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్తానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశారు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించారు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్ కంపెనీలో చేరారు. సహాయ పాత్రలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించారు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందారు. దో ధారి తల్వార్ , షేర్-ఎ-అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించారు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, "ఆలం ఆరా" విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించారు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ షేక్స్‌పియర్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరారు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించారు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించారు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన "పఠాన్" నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహ చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్ తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ "షేక్స్పియేర్సా" తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ ఔర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు - కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు. పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్ లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్ ను "ది గ్రేటెస్ట్ షోమాన్"గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్ లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్ లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్ ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్ లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్.రాజ్‌కపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద- అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ ల కుమార్తె శ్వేత బచ్చన్ ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులు కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది.. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝా (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార - (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949%-% రాష్ట్రపతి మెడల్‌బీ 1954%-% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956- సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%-% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

# ఆహారపు అలవాట్లపై అవగాహన ఏదీ?

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు. మనిషి బతకడానికి తిండి అత్యవసరం. అయితే తిన్న తిండి జీర్ణం కావడం అతి ముఖ్యం. అందుకే ఎలాంటి ఆహారం తినాలి? ఎంత తినాలి? ఆదెంత శుభ్రంగా ఉండాలి? ఉప్పు, కారం వంటి వాటితో పాటు ఎంత మోతాదులో ఆహారం తీసుకోవాలి? అనే అంశాలపై కనీస అవగాహన ఉండి తీరాలి. ఆరోగ్యానికి ఆహారమే పునాది. రోజును ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభించాలి. చాలాకరకు జబ్బులకు గతి తప్పిన ఆహార అలవాట్లే కారణం. భోజనం చేసేటప్పుడు ప్రశాంతంగా ఉండాలి. భోజనం మీదే దృష్టి పెట్టి. రుచిని ఆస్వాదిస్తూ తినాలి. బాగా నములుతూ, నెమ్మదిగా తినాలి. పూర్తిగా నమలి తింటే ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు సరిగా ఒంట పడతాయి. ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు అన్నీ సమతులంగా ఉండేలా చూసుకోవాలి. రోజుకు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తినాలన్నది ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసు. వీటిల్లో 150 గ్రాముల పండ్లు, 250 గ్రాముల కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. మనిషి ఆరోగ్యం జీర్ణ వ్యవస్థ పై ఆధారపడి ఉంటుంది. కొవ్వు పదార్థాలు కాకుండా, ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా జీర్ణ క్రియ సమస్యలు మటుమాయం అవుతాయి. గుండె, ఎముకల ఆరోగ్యం, శరీరంలోని మిగిలిన భాగాల ఆరోగ్యాన్ని కాపాడు కోవడం వెనుక జీర్ణ వ్యవస్థ పనితీరు చాలా ముఖ్యం. ఆరోగ్యం మన చేతుల్లో ఉండాలంటే , జీర్ణవ్యవస్థలో ప్రధానమైన కాలేయం ను జాగ్రత్త గా కాపాడు కోవాలి. జీర్ణ వ్యవస్థలో వచ్చే మార్పుల ద్వారా గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యల వల్ల గుండె మంట, కడుపు నొప్పి, అతిసారం, కడుపు ఉబ్బరం, వికారం, వాంతులు కలిగే అవకాశం ఉంటుంది. చిరు తిండ్లు, ఘాటైన ఆహారం అధిక కెఫిన్, పంచదార సేవనం, తదితర అనారోగ్యకరమైన ఆహారం వల్ల ఉదర నాళంలో సమస్యలు వస్తాయి. అధిక కొవ్వుతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల పేగుల గోడలలో మార్పులు కలిగించి ఉదర నాళంలో కణితులు ఏర్పడే అవకాశం కలుగుతుంది. ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల, ఐబిడి, హెమరాయి, మలబద్ధం కలిగిన వ్యాధులను నివారించ వీలు కలుగుతుంది. తీసుకునే ఆహారంలో సరిపడా ప్రొటీన్ ఉండేలా, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. జీర్ణ వ్యవస్థ ప్రక్రియను తగ్గించే అధిక కొవ్వు కలిగిన ఆహారాన్ని పరిమితం చేసుకోవాలి. వంటకాల్లో ఆలివ్ ఆయిల్ను వినియోగించడం చేయాలి. ఆహారం జీర్ణం కావడానికి సమయం ప్రకారం ఆహారాన్ని తీసుకోవడం అతి ముఖ్యం. పసిరకలు, పాంక్రియాస్ సమస్యలతో పాటు మలబద్ధకం, మలంలో రక్తం రావడం, కొలన్ క్యాన్సర్ వంటి సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు తరుచూ వస్తుంటాయి. పొగ తాగడం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. నిరంతర ఒత్తిడి వల్ల కూడా అల్సర్ రావడానికి అవకాశాలు ఉంటాయి. మామూలుగా త్రేన్పులు వచ్చినా, అపాన వాయువులు ఎక్కువగా వచ్చినా గ్యాస్ట్రిక్ సమస్య ఏర్పడిందని అనుకోవడం, అలా ప్రపంచంలో గ్యాస్ట్రిక్ నివారణకు ఏటా రూ లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు. దోసకాయలు, పుచ్చకాయ, మామిడి మొదలైన పండ్లలో నీరు ఉంటుంది. ఈ పండ్లు అవయవాలను, జీర్ణ వ్యవస్థను శుభ్రపర దానికి సహాయ పడతాయి. ఆహారంలో వీలైనంత ఎక్కువ తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు ఉండాలి. సమతుల్య భోజనం తినడానికి ప్రయత్నించాలి. రుచిగా ఉందని అతిగా తినకుండా చూసుకోవాలి. గింజలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. చిరుతిండి, కృత్రిమ మధుర పదార్థాలు, రంగులు లేదా అధిక చక్కెరలు కలిగి ఉన్న అధిక ప్రాసెస్ చేసిన ఆహారాలను నివారించాలి. మానసిక ఒత్తిడి... గుండె సమస్య నుండి జీర్ణ సమస్యల వరకు అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఒత్తిడి స్థాయిలు క్రమబద్ధీకరణకు వ్యాయామం, ధ్యానం, యోగా, ఇష్టపడేదాన్ని చేయడం, శరీరంపై ఒత్తిడి వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి.

# సాహిత్యానికి ఇంద్రగంటి సేవలు

తెలుగు సాహితీ ప్రపంచంలో సుపరిచితులైన సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంతశర్మ. ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ దాదాపు లేదనే చెప్పాలి. పండిత వంశంలో జన్మించి, సాహితీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, సినిమా పాటలు రాసిన కవిగా, పండితునిగా, కథా రచయితగా, పత్రికా సంపాదకునిగా, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ప్రత్యేక గుర్తింపు పొందారు. తూర్పు గోదావరి జిల్లా, రామచంద్ర పురంలో శ్రీకాంత శర్మ మే 29 1944 న జన్మించారు. ఆయన తండ్రి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి. తెలుగు పొట్టి కథలకు "కథానిక" అనే అద్భుతమైన పేరు సూచించి, ఆ సాహితీ ప్రక్రియకు ఒక సమున్నత స్థానాన్ని కల్పించిన హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి కావడం మూలాన, చిన్ననాటి నుండే సాహిత్య వాతావరణం లో పెరిగిన శ్రీకాంత శర్మ, విద్యార్థి దశలోనే రచనా వ్యాసంగం చేపట్టారు. తెలుగులో ఎం.ఏ. పట్టభద్రులై, తర్వాత అధ్యాపకుడు కవిగా శర్మ పేరొందారు. అనేక లలిత గేయాలు కవితలు, సాహిత్య వ్యాసాలతో పాటు రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలను రచించారు. జన్మనిచ్చిన పితృ దేవుల వారసత్వాన్ని నిలబెట్టడంతో పాటు, అర్థవంతమైన రచనలెన్నో చేసి, సాహితీ ప్రియుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు శ్రీకాంత శర్మ. అపురూపమైన భావావేశం సొంతం చేసుకుని, ఆవేశాన్నైనా, ఆవేదనన్నైనా అక్షరాల్లో లయబద్ధంగా అమర్చ గలగడం, పాఠకుల మనసులతో పాటు, మెదళ్ళనీ రచనల ద్వారా కదిలించ గలగడం శ్రీకాంత శర్మ ప్రత్యేకతలు. పలు తెలుగు సినిమాల్లో ఆయన పాటలు రాశారు. 'కృష్ణావతారం', 'నెలవంక', 'రావుగోపాల రావు', 'రెండుజెళ్ల సీత', 'పుత్తడి బొమ్మ', 'చైతన్య రథం' వంటి చిత్రాల్లో శ్రీకాంత శర్మ పాటలు రాశారు. తన కుమారుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెరకెక్కించిన 'సమ్మోహనం' సినిమాలోనూ ఆయన పాటను రాశారు. ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఉప సంపాదకులుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టినా, కొంతకాలం సినిమా రంగంలో పని చేసినా, ఆలిండియా రేడియోలో అడుగు పెట్టాకనే శ్రీకాంతశర్మ సృజనాత్మక పూర్తిగా రెక్కలు విప్పుకుంది. ఆయన రచించిన ఎన్నో సంగీత రూపకాలు జాతీయ స్థాయిలో బహుమతులు అందు కున్నాయి. ఆయన రచించిన లలిత గీతాలు ఈనాటికీ బహుళ ప్రాచుర్యంలో ఉన్నాయి. తెలుగు నాటక రంగానికీ, తెలుగు సాహిత్య రంగానికీ ఆయన చేసిన కృషి ఎన్నదగినది. 1976లో ఆకాశవాణి విజయ వాడ కేంద్రంలో అసిస్టెంట్ ఎడిటర్ గా చేరారు. తెలుగు ప్రసంగాల విభాగం చూస్తూ ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు ఉషశ్రీకి సహాయకునిగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. శర్మ వివిధ పత్రికలలో గేయాలు, కవితలు, సాహిత్య వ్యాసాలు వాశారు. అనేక రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలు రచించారు. రేడియో ప్రసంగాలు చేశారు. 1994లో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌గా నిజామాబాద్ కేంద్రంలో పని చేశారు. 1995లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంపాదకులుగా చేరారు. 1977లో అనుభూతి గీతాలు కవితా సంపుటికి ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, 1979లో నూతలపాటి సాహితీ పురస్కారం, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో అమరావరం డాక్యుమెంటరీకి ప్రథమ బహుమతి, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో వర్షానందిని సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1986లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నేనూకుని నేను సృజనాత్మక రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మాటా - మౌనం సంగీత రూపానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నిశ్శబ్దగమ్యానికి ద్వితీయ బహుమతి, 1990లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మెట్లకు ద్వితీయ బహుమతి, తదితరాలు సొంతం చేసుకున్నారు. ఆయన సతీమణి ఇంద్రగంటి జానకీబాల ప్రముఖ రచయిత్రి. నవలా రచయిత్రిగా, రేడియో కళాకారిణిగా, లఘు కథల రచయిత్రిగా, కవయిత్రిగాను సుపరిచితులు. కుమార్తె కిరణ్మయి కూడా లఘు చిత్రాలు తీస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

కుమారుడు ఇంద్రకంటి మోహన కృష్ణ సినీ దర్శకునిగా మంచి గుర్తింపు పొందారు. దర్శకునిగా ఆయన తొలి చిత్రం 2004లో గ్రహణంకు భారత జాతీయ చలన చిత్ర పురస్కారం, ఉత్తమ నూతన దర్శకునికి నంది పురస్కారంతో పాటు ఆ సినిమాకు 11 అవార్డులు దక్కడం విశేషం. 2006లో మాయాబజార్, 2008 లో అష్టా చమ్మా, 2011లో గోల్కొండ హైస్కూల్, 2013లో అంతకు ముందు ఆ తర్వాత ( ఉత్తమ కథా రచయిత గా నంది అవార్డు), 2015లో బందిపోటు, 2016లో జెంటిల్ మాన్, 2017 లో అమీతుమీ, 2018లో సమ్మోహనం, 2020లో వి. తదితర చిత్రాలలో తన ప్రతిభను చాటారు.

# పర్వతారోహణకు పెరుగుతున్న ఆదరణ

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నార్గే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమత' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమ' పర్వతమని పిలుస్తారు. 1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్ సబ్-రేంజ్'లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రమాదంతోనే అత్యంత ఉంటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సిజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రాస్ట్‌బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి.

ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధిరోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం.

# ధాన్యం కొనుగోలలో దిగుమతులలో అలసత్వం వహిస్తున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.

**తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కటింగులు కోతలు లేకుండా దిగిమతులు చేయించాలి.**
**ధాన్యం దిగుమతులలో కటింగులు కోతలు విధించే మిల్లర్లపై చర్యలు తప్పవు.**
**తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ సత్య శారద.**



ఖానాపురం మే 28 (వుదయం ప్రతినిధి) రైతుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని కొనుగోలలో దిగుమతులలో అలసత్వం వహిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ సత్య శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంతో పాటు పెద్దమ్మగడ్డ, మనుబోతులగడ్డ గ్రామాల్లోని తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కొనుగోల జాప్యంపై దిగుమతుల జాప్యంపై అశ్రద్ధ వహిస్తున్న సంబంధిత శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తక్షణమే తడిసిన వరి ధాన్యాన్ని వేరుగా ట్యాగ్ చేసి మిల్లులకు పంపించాలని అలాగే కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలు అయిపోయిన వరి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు వెంటనే తరలించి ఎలాంటి కటింగులు కోతలు విధించకుండా దిగుమతులు అయ్యే విధంగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని గింజ లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తారని రైతులకు కలెక్టర్ వివరిస్తూ, రైతులు సమన్వయం పాటించాలని తెలుపుతూ కొనుగోలు కేంద్రాలలోని ఉన్న ధాన్యాన్ని కానీ రహదారి వెంట పోసిన వరి ధాన్యాన్ని కానీ గింజ లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతోనే కొనుగోలు చేసే విధంగా అధికారులు పనిచేస్తారని రైతులకు కలెక్టర్ తెలిపారు. వర్షాభావ పరిస్థితితో కొనుగోలలోగాని దిగుమతులలోగాని జాప్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని రైతులకు కలెక్టర్ తెలిపారు. పలువురు రైతులు కలెక్టర్ తో మాట్లాడుతూ వర్షా బావ పరిస్థితి వల్ల ధాన్యాన్ని ఆరబోసే పరిస్థితి లేనందున తేమశాతం ఉన్నా లేకున్నా తేమశాతాన్ని పట్టించుకోకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ కు రైతులు వివరించారు. రైతుల మాటలను విన్న కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఒక నిర్ణయానికి వచ్చి తొందర్లో నే మీ ధాన్యాన్ని కొనుగోలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని రైతులకు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట డిసిఓ నీరజ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎస్ఐ సిహెచ్ రఘుపతి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, సివిల్ సప్లై డిటి సంధ్యారాణి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల బిక్షంరెడ్డి, రైతులు కస్పాద సాంబయ్య, పల్నాటి శ్రీను, కామని శంకర్, వెంకన్న, పరిష, సుధాకర్, యాలాద్రి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు ధాన్యం తడిసి కొనుగోలులో ఇబ్బందులకుగురై కౌలు రైతు మృతి.

**మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.**
**మృతదేహంపై పూల మాల వేసిన ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు.**



ఖానాపురం మే 28 (వుదయం ప్రతినిధి) వరి ధాన్యంను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని పోవడంతో అకాల వర్షాలతో ధాన్యం తడిసి దిగుమతులు కాక తడిసిన ధాన్యానికి మిల్లర్స్ కటింగులు కోతులు విధించడంతో పంట పొలంపై పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అని మనస్థాపానికి గురైన గూగులోతు బద్రు (58) అనే కౌలు రైతు అవస్థకు గురై హన్మకొండలోని ప్రైవేటు ఆస్పత్రిలో గత రెండు రోజులుగా చికిత్స పొందుతూ గత రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలలోగాని ధాన్యం దిగుమతులలోగాని ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడం పంటలపై పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అని మనస్థాపానికి అవస్థకు గురైన కౌలు రైతు మృతి చెందాడని తెలుపుతూ, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తెలుపుతూ, అకాల వర్షం కొనుగోలు కేంద్రాల్లోని కొనుగోలు మందకోడిగా సాగడం మిల్లర్ల వద్ద ధాన్యంలో కటింగ్లు కోతలు విధించడం తట్టుకోలేకనే కౌలు రైతే మృతి చెందినట్లు ఉమ్మడి జిల్లా మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ తెలిపారు.

# ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి,

**ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

నాగర్ కర్నూల్ మే 28(వుదయం ప్రతినిధి) ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ల నమూనా మేరకు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం, తిమ్మాజీపేట మండలం లోని ఇప్పలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారిని రేణుక భర్త రాములు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుతో మాట్లాడుతూ...... ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కాగా అమలు చేయాలని, జూన్ రెండో తేదీ నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంటిని ప్రారంభించుకునేలా పనులు పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. మిగిలి ఉన్న గృహ నిర్మాణని తాపీ మేస్త్రీలు, కార్మికులు సకాలంలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకోవడానికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి ఇది అందుబాటులో ఉండేలా చూడాలని, ఇసుకను ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గృహ నిర్మాణ యాప్‌లో పొందుపరి చే విషయంలో ఎలాంటి



సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో నిర్మిస్తున్న నూతన అంగన్వాడీ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ సంగప్ప, తిమ్మాజీపేట మండలం ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ధాన్యం తరలింపు రవాణాకు అధికారులు అత్యంత కీలకంగా వ్యవహరించాలి,

**ధాన్యం తరలింపుకు లారీలను అధిక మొత్తంలో వినియోగించాలి,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

నాగర్ కర్నూల్ మే 28(వుదయం ప్రతినిధి) జిల్లాలో చివరి దశలో ఉన్న వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులు కొనుగోలు నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రెవిన్యూ, పౌరసరఫరాల, రవాణా శాఖల అధికారులు, మిల్లర్లు, లారీ అసోసియేషన్ సభ్యులు, అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...... జిల్లావ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం ఎక్కడా కూడా తడవకుండా కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు, గోదాములకు తరలించేందుకు రవాణాకు అవసరమైన లారీలను అధిక మొత్తంలో వినియోగించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తరలింపు విషయంలో అధికారులు ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యాన్ని తడిసిపోకుండా కాపాడటం ముఖ్యమని, కొనుగోలు చేసిన వెంటనే లారీలకు ఎక్కించి తక్షణమే గోదాములకు తరలించాలని స్పష్టం చేశారు. యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా ఉండేలా అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల



నేపథ్యంలో వరి ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాలనుండి మిల్లులు, గోదాముల వరకు రవాణా చేయడంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన లారీలు, హమాలీలు అధిక సంఖ్యలో వినియోగించాలని చెప్పారు. రెవిన్యూ, పౌరసరఫరాల, రవాణా శాఖల అధికారులు, మిల్లర్లు, లారీల అసోసియేషన్ యజమానులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ,

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 28(వుదయం ప్రతినిధి) బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్ కార్పొరేషన్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో రాజీ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లబ్ది దారుల వివరాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్,మాట్లాడుతూ %౦% రాజీవ్ యువ వికాసం స్కీమ్ ద్వారా దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక రూపొందించి, జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఏర్పాట్లను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు . స్వయం ఉపాధి యూనిట్ల ప్రారంత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. యూనిట్లన్నీ గ్రౌండింగ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుంటూ, స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో లబ్ధిదారుల యూనిట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాపై మండలాల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని, అధికారులు ప్రణాళికబద్ధంగా పనిచేసే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు లబ్ధిదారులు మండలంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సందర్శించే లా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మధిరలో ఘనంగా యన్.టి.ఆర్. జయంతి వేడుకలు

మధిర మే 28 (వుదయం ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు తెలుగుదేశం తమ్ముళ్లు మధిరలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, జిల్లా మాజీ బాధ్యులు వంగాల రామకోటి, పట్టణ టిడిపి కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, మధిర రూరల్ పార్టీ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, మహిళా నాయకురాలు కోనేరు రాణి, మేడేపల్లి రాణి తదితరులు యన్.టి.ఆర్. విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు రామారావని, మహిళలు, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన కృషి చేసారని కొనియాడారు. అనంతరం పార్టీ శ్రేణులతో ర్యాలీ గా జిలుగుమాడు, క్లబ్ సెంటర్, నందిగామ రోడ్, అంబేద్కర్ సర్కిల్ లో వున్న యన్.టి.ఆర్. విగ్రహాలకు పూలమాలలు వేసినివాళిఘటించారు.వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు వితరణతో మజ్జిగ పాకెట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చావా శివాజి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు,



పాశం రామనాధం, వేల్పుల కొండ, ములకలపల్లి వినయ్, గూడెల్లి నాగేశ్వరరావు, కట్టా సుధీర్, యర్రం వెంకటకృష్ణ, యస్.కె.జానీ, గద్దల కృష్ణ, వాసిరెడ్డి ఈశ్వరరావు, నాగులంచ శ్రీనివాసరావు, భరత్, గద్దం మల్లిఖార్జునరావు, చటారి ముసలి, కొత్తమాసు రామారావు, చెన్నం స్వామి, వినుకొండ కృష్ణమూర్తి, వీరవల్లి కోటేశ్వరరావు, కొమ్మూరి నాగార్జున, మువ్వా రాజేష్, కేశవపట్నం రామయ్య, గద్దల నరసింహారావు, బోణాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# బూత్ స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి.



మధిర,మే28 (వుదయం ప్రతినిధి) బూత్ స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ అన్నారు. బుధవారం బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం మధిర పట్టణ బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు పాలేరు ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్ధి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా శక్తి కేంద్ర ప్రముఖ్ మందడపు సుబ్బారావు, సహ ప్రముఖ్ జ్వాలా నరసింహారావు, మధిర ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... అన్నీ మండలంలో ప్రతి బూత్ స్థాయిలో పటిష్టమైన పార్టీ నిర్మాణం జరగాలని అన్నారు. ప్రజా సమస్యలు పై ద్రుష్టి పెట్టి ప్రజల పక్షాన పోరాటం చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రతి నాయకులు కార్యకర్తలు పని చెయ్యాలని సూచించారు. ప్రతి మండలంలో శక్తి కేంద్ర ఇంచార్జి ప్రముఖ్ లను ఏర్పాటు జరగాలని కోరారు. పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చెయ్యాలని,స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయం గా మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పని చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరావు,జిల్లా నాయకులు అనగాని రామారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కృష్ణారావు, బోనకల్లు జిల్లా %ంచె% మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్,జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు జంపాల రవి, జిల్లా నాయకులు గుండా చంద్రశేఖర్ రెడ్డి,వీరపనేని అప్పారావు,సీనియర్ నాయకులు యోగేశ్వరావు,మీనుగు శంకర్, జడ కృష్ణ, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి,నున్నా వెంకయ్య,ముదిగొండ ప్రధాన కార్యదర్శి మెట్టెల వినయ్ వివిధ హోదా ల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల మే 28 (వుదయం ప్రతినిధి) పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ చెక్ పోస్టులలో 24 గంటలు నిరంతర నిఘాలో ఉంటాయనీ పోలీసు శాఖ పశుసంవర్ధక శాఖ సిబ్బంది షిఫ్టుల వారీగా సమన్వయంతో పని చేస్తారని ఎస్పీ వివరించారు పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని అనుమతి పత్రాలు లేకుండా ఆవులు దూడలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు పశువులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలనీ ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా రవాణాలో పాల్గొనరాదని సూచించారు ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఎవరైనా అనుమానాస్పద రవాణా గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత రెచ్చగొట్టే అసభ్యకరమైన పోస్టులు పెడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**రాష్ట్ర వ్యాప్తంగా నర్సరీ పాఠశాలలు విధ్యను అమలు చేయాలి:టీఎస్ యుటీఎఫ్ అధ్యక్షులు షేక్ రంజాన్ మరియు మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు**



మధిర మే 28 (వుదయం ప్రతినిధి) తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు షేక్ నాగూర్ వలి, జి రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ప్రచార జాత ఎర్రుపాలెం మండలంలో ఎర్రుపాలెం, తెల్లపాలెం, జమలాపురం మీనవోలు గ్రామాల్లో కొనసాగినది. మఎర్రుపాలెం మండల కేంద్రంలో ప్రారంభించిన విద్యా జాతాలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగాఅందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు పది రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతాలో తెలియజేశారు. ఎర్రుపాలెం మండలం టిఎస్ యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. ఈ ప్రచార జాతాలో సంఘ జిల్లా కమిటీ సభ్యులు యు నాగేశ్వరరావు, బండారు నాగరాజు ఎర్రుపాలెం మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు మండల నాయకులు ఎం సుధాకర్ యామిని బాజీఖాన్, కాంగ్రెస్ నేతలు నాగు,శ్రీనివాస రెడ్డి,వెంకట రత్నం, బోస్, జానీభాషా, పిచ్చిరెడ్డి, వివిధ గ్రామ ప్రజలు విద్యా శ్రేయోభిలాషులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

**వేములవాడ నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు...**
**యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి...**
**కథలపూర్ మండల ప్రజల కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు...**



కోరుట్ల మే 28 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ లు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వం గడచిన 10 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ విద్యార్థులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే వేములవాడ నియోజకవర్గానికి 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో కుల మతాలకతీతంగా అంతర్జాతీయ ప్రామాణికలతో ఉండేటట్లుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గానికి ఇట్టి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను అందించడం చాలా ఆనందదాయకమన్నారు ఇందుకు కృషి చేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మండల కేంద్రంలో బుదవార పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీష ప్రసాద్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి మండల కార్యవర్గ సభ్యులు జవాజి రవి పంబాల శంకర్ బీసీ సెల్ లింగ గౌడ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ నాయకులు లింగారావు తలారి మోహన్ అంగ మహేష్ ముధం శేఖర్ పాల నవీన్ బోదాసు నర్సయ్య కారపు గంగాధర్ రమేష్ నాయక్ నాసర్ అంజా గౌడ్ మండల గ్రామ స్థాయిలలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎంఎంఎస్ యాప్ లో ఎవరి ఫోటోతోనైనా మాస్టర్లు వేయొచ్చా?

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు ఉండవా?



భద్రాద్రి కొత్తగూడెం మే 28 (వుదయం ప్రతినిధి)జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఆగని అవినీతి నిబంధనలకు విరుద్ధంగా పని ప్రదేశంలో లేని కూలీని వేరే కూలితో సృష్టించి బోగస్ ఫొటోస్ తో మాస్టర్లు వేస్తూ ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారుల్ని తప్పుదారి పట్టించడం అదే ధోరణి కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే చుంచుపల్లి మండల పరిధిలోగల గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024-25 వార్షిక సంవత్సరంలో ఒక పని చేయని కూలి కార్డుపై పనిచేసినట్లు మాస్టర్లు వేసి సుమారుగా 23 వేల రూపాయలు అవినీతి జరిగిందన్న ఆరోపణలపై 2026 ఫిబ్రవరి నెలలో వుదయం దినపత్రికలో వార్త ప్రచురితం కాగా వార్తపై మండల ఎంపీడీవో అధికారి స్పందించి దానిపై విచారణ చేయమని గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఏపీవో గౌతమ్ పూర్ పంచాయతీ సెక్రెటరీ కి అప్పగించారు వారి ఆధ్వర్యంలో విచారణ చేసి గౌతమ్ పూర్ పంచాయతీ ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని పనిచేసిన కూలీలకే అకౌంట్లో డబ్బులు పడుతున్నాయని రిపోర్టు ఇచ్చిన రెండు రోజులు గడవక ముందే మళ్లీ అదే ధోరణి లేని మనిషిని వేరే మనిషితో సృష్టించి ప్రభుత్వా బంధానాలను పక్కకు పెట్టి ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం పై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అక్రమార్కుల చేతుల్లో కీలుబొమ్మల్లాగా ఆడిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో జోరుగా వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఉపాధిలో అవకతవకలు జరుగుతున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. **గౌతమ్ పూర్ పంచాయతి సెక్రటరీ వివరణ కోరగా!**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు వేరొకరి ఫోటోతో రానివారి మాస్టర్లు వేయడం ఎలా సాధ్యపడుతుందని పంచాయతీ సెక్రెటరీని అడగగా ఉపాధిలో పనిచేసే కూలీలను మేటి నీ పంచాయతీ దగ్గరికి పిలిపించి ఒకరి ఫోటో పెట్టి ఇంకొకరి మాస్టారు ఎందుకు వేస్తున్నారని వారిని ప్రశ్నించగా మేటి ఫోటో తీయడానికి ఎవరు లేక తనకి బదులు వేరొకరిని పెట్టి మాస్టారు వేసుకుంది అంతేగా ఎవరికైనా అన్యాయం జరిగిందని మీకు వచ్చి చెప్పారా ఊరికే పొద్దాకల మమ్మల్ని గ్రామపంచాయతీ దగ్గరకు వచ్చి ఎందుకు ఇలా విసిగిస్తున్నారు అలా చేయడం తప్పు కాదు కదా మేము ఏం చెప్పినా మీరు నమ్మరు కానీ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ అనడం గమనార్హం.

# ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి





మే 28 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): శ్రీ నందమూరి తారక రామారావు102 వ జయంతి సందర్భంగా బుధవారం దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి నందమూరి తారక రామారావు.కి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా, సొసైటీ మాజీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, చిలుకుబత్తుల ఆంజనేయులు, పల్లెల గాంధీ, కూకలకుంట కోనయ్య, కుకలకుంట సురేష్,నందమూరి సూర్యరావు, చందా సుబ్బారావు, కూకలకుంట మాధవరావు, జోన్ బోయిన శ్రీనివాసరావు, ఎలమర్తి కిషోర్ రామకృష్ణ . తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా నాగుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ దేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 102 వ జయంతి సందర్భంగా నాగుపల్లి సెంటర్లో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ రాము, కార్యదర్శులు వెంపటి చెన్నారావు, వట్టి రమేష్, నాగుపల్లి గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు కందిమల్ల శ్రీనివాసరావు, పుష్పారావు, ఇస్లావ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మాధవాచారి, వడ్డాణ వెంకటేశ్వరరావు, చంద్రం, తదితరులు పాల్గొన్నారు

# కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరు...

**కొండ్రికర్ల బ్రిడ్జి ని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
**దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న కొండ్రికర్ల కల గ్రామ ప్రజల కల నెరవేరిన వేళా...**
**ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్న కొండ్రికర్ల గ్రామస్తులు...**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు ల చిత్రపటాలకు పాలాభిషేకం...**





కోరుట్ల మే 28 (వుదయం ప్రతినిధి) ఎన్నో సంవత్సరాలుగా ఎదురి చూస్తున్న కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణానికి మహర్దశ వచ్చింది గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మంగళవారం బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్ల 80 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం ద్వారా విడుదల చేయించారు ఇందులో భాగంగా బుధవారం కొండ్రికర్ల గ్రామ ప్రజలు బ్రిడ్జి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బ్రిడ్జిని సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బ్రాండ్ పేపర్ రాసిచ్చిన అప్పటి ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకొని గెలిచాక బ్రిడ్జి నిర్మాణం గురించి ఊసే ఎత్త లేకపోయారని కేవలం అధికార దాహం కోసమే బాండ్ పేపర్ రాసి ఇవ్వడం జరిగిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్ల 8 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు గెలుపైన ఓటమైన ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అన్నారు ఇట్టి నిధుల మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు అనంతరం కొండ్రికర్ల గ్రామ ప్రజలు జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు కొండ్రికర్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సీతాయి గూడెం లో ఉచిత వైద్య శిబిరం

**వైద్యురాలు డాక్టర్ ప్రియాంక**



చంద్రుగొండ మే 28 : (వుదయం ప్రతినిధి ) అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోగల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక. ఆధ్వర్యంలో చంద్రుగొండ మండలం సీతయ్య గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించడం జరిగినది ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లు తేలికపాటి వ్యాయామాలు చేయడం ద్వారా రక్తపోటు మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చని మరియు 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు సాధారణ రక్త పరీక్షలు ఉపకేంద్ర ఆరోగ్య కార్యకర్త ల ద్వారా చేయించుకొని అవసరమైన చికిత్సలు తీసుకోవాలని తెలియజేసినారు ఈ సంవత్సరము వర్షాలు ముందుగానే ప్రారంభం అయ్యాయి కనుక అందరూ మీ యొక్క ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. లిక్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీలి ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట నందు డాక్టర్ ప్రియాంక. మరియు డాక్టర్ తన్మయి. ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న వ్యాధిగ్రస్తులకు %దీ% ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలకు గాను న్యూట్రిషన్ కిట్స్ అందజేయడం జరిగినది క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటుగా మంచి పోషకాహారం ఆహారం తీసుకున్నప్పుడు మాత్రమే వ్యాధి నుండి సంపూర్ణంగా విడుదల పొందుతారు అని వైద్యురాలు డాక్టర్ ప్రియాంక,ఈ వైద్య శిబిరము నందు వైద్యురాలు డాక్టర్ ప్రియాంక, ఎం ఎల్ హెచ్ పి హారిక, ఆరోగ్య కార్యకర్త భవాని, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.....

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన...

**జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణం 25, 26వ వార్డులో 40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని ప్రతి ఒక్క అధికారి నాయకులు ప్రజలు బాధ్యతతో పని చేయాలన్నారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జగిత్యాల డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పన కు 34 కోట్లను 40 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని 14 జోన్లు 126 సర్వే నంబర్ లు మార్చడం జరిగింది చట్ట బద్దంగా అనుమతులు వస్తున్నాయన్నారు పట్టణ పరిశుభ్రత పచ్చదనం పారిశుధ్యం ముఖ్యమని మున్సిపల్ సిబ్బంది కి ప్రజలు సహకరించాలన్నారు ప్రజలు ప్లాస్టిక్ ను తక్కువ వాడడం తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని లే అవుట్ ప్రకారం ప్రజలు నిర్మాణాలు చేపట్టే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఆరుముల్ల పవన్ షకీల్ చిక్కుల భూమయ్య డిఈ నాగేశ్వర్ డిఈ పబ్లిక్ హెల్త్ వరుణ్ ఏఈ శరన్ టిపిఓ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పట్టణ ఆయా వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం అయ్యాయి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 28(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సరస్వతి పుష్కరాలు విజయవంతంపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాలకు 30.లక్షల మందికి పైగా భక్తులు వచ్చారని తెలిపారు. పుష్కరాలు ఏర్పాట్లు పై నిరంతరం ప్రభుత్వ మార్గదర్శనం.మేరకు సమీక్షలు నిర్వహించి దిశానిర్దేశం చేసిన ప్రకారం జిల్లా యంత్రాంగం సర్వం సన్నదం చేసినట్లు తెలిపారు. సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. హారతి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసి ప్రతి రోజు కాశీ పూజారులచే సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహించామని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి ప్రతి 50 మీటర్లకు ఒక గజ ఈతగాళ్ళును పెట్టినట్లు తెలిపారు. సింగరేణి రెస్క్యూ టీము, ఎస్డీఆర్ ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు సెక్టార్లు, జోన్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షణకు అధికారులను నియమించినట్లు తెలిపారు. టెంట్ సిటీ ఏర్పాటు ద్వారా 40 రూములు, 200 డార్మెటరీ, ఫుడ్ కోర్టు, కిడ్స్ ప్లే జోన్, వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు ద్వారా భక్తులను ఘాట్ వరకు, ఘాట్ నుండి బస్ స్టాండ్, దేవాలయం సమీపం వరకు ఉచిత సేవలు అందించినట్లు తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించామని తెలిపారు. వర్షం వల్ల అవాంతరాలు వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. చలి వేంద్రాలు ఏర్పాటు ద్వారా మంచినీరు సరఫరా చేసినట్లు తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు మజ్జిగ, మంచినీరు సరఫరా చేయడంతో పాటు క్యూ లో ఉన్న భక్తుల సౌకర్యార్థం కూలర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎప్పటి కపుడు భక్తులతో ముకాముఖీ అవుతూ చెప్పిన సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. సమాచార కేంద్రాలు ఏర్పాటు ద్వారా తప్పి పోయిన భక్తుల, ఇతర సమాచారం అందించినట్లు తెలిపారు. వ్యర్థాలు నిర్వహణకు కాళేశ్వరంలో ఇన్సినరేటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణ చాలా సంతృప్తిని ఇచ్చినట్లు తెలిపారు. ఈ అనుభవం రాబోవు గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎంతగానో దోహదపడతాయని



అన్నారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ 3 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమని లక్షల్లో భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. 90 షటిల్ బస్సులు ఏర్పాటు ద్వారా భక్తులను బస్ స్టాండ్ నుండి ఘాట్ వరకు ఉచితంగా రవాణా చేసినట్లు తెలిపారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమని, చాలా ప్రామాణికంగా తీసుకుని బందోబస్తు నిర్వహించామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ లలో పటిష్ట పోలీస్ పహారా నిర్వహించామని అన్నారు. అటవీ ప్రాంతం కావడం, మధ్యలో వర్షం రావడం జరిగిందని, తద్వారా రవాణాకు ఇబ్బందులు ఎదురైనా అధిగమించామని అన్నారు. అటవీ ప్రాంతం. కావడం వల్ల పార్కింగ్ ఏరియాలు ఏర్పాటు చేయుటకు ఇబ్బందులు వచ్చాయని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్షం వల్ల ఇబ్బందులు వచ్చినా 24 గంటలు పనిచేశామని తెలిపారు. నా 8 సంవత్సరాలు సర్వీస్ లో ఇదొక మంచి అనుభవంగా ఉపయోగపడుతుందని తెలిపారు. వివిఐపిలు, వీఐపీలు వచ్చారని అయినా పటిష్ట బందోబస్తు నిర్వహించామని అన్నారు. సరస్వతి పుష్కరాలకు మీడియా విస్తృత ప్రచారం కల్పించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ బోనాల కిషన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

### వన మహొత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.



రంగరెడ్డి జిల్లా మే28(వుదయం ప్రతినిధి): బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయభావనంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధితఅటవీ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు,మున్సిపల్ కమిషనర్లతో వన మహోత్సవం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఆర్డిఏ41,72,710, విద్యాశాఖ 89,428, అటవీ శాఖ 9,53,757 లక్షలు, జిల్లాలోనిఅన్ని మున్సిపాలిటీలు విరివిగా మొక్కలు నాటెందుకు సిద్ధం చేయాలనితెలిపారు. నేషనల్ హైవే, రోడ్లు మరియు భవనాలు, పంచాయతీ రాజ్ రోడ్లకుఇరువైపుల ఎక్కువగా మొక్కలు నాటలని కలెక్టర్ అన్నారు. ప్రతి శాఖ తమపరిధిలో 3 రోజుల్లో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని తెలిపారు. ప్రతిప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు ఎక్కువగా నాటాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ వారు ఈత వనాలను సొసైటీల ద్వారా వారికి ఇచ్చినస్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాలవారీగా మండలాల వారీగా ఒక రోజు పెద్ద మొత్తంలో మొక్కలు నాటే విధంగాప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రముఖ రోజులలోపెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని అధికారులకుసూచించారు. వర్షాకాలం మొదలైనందున మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే మొక్కలను అలాగే ఔషధ మొక్కలను నాటేలా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు మొక్కలు నాటిన రోజు నుండి చెట్లకి నీళ్లుపొసేందుకు పాదులు చేయాలనీ, ఎరువు వేయాలని, ప్రతిరోజు నీళ్ళ పెట్టాలని,మొక్కలకి చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి,అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, పిడి డిఆర్డీఎ శ్రీలత, డీపీఓ సురేష్‌మోహన్, మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, మే28(వుదయం ప్రతినిధి): నెన్నెల మండలంలో ఎర్రవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలంలో కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశిల్దార్ మహేంద్రనాథ్ కలిసి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం రాబోతుందని, ఈ నేపథ్యంలో మండలంలోని ఎర్రవాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలోని జంగల్పేటలోని కొత్తగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పథకం ఫలాలు అందే విధంగా జాబితా రూపకల్పనలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ ప్రాంతంలో అటవీ శాఖ అభ్యంతరం చెబుతున్న భూములను పరిశీలించి వాటికి సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జోగాపూర్, ఆవుడం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవేందర్రెడ్డి, ఎస్.ఐ., మండల పంచాయతీ అధికారి, ఎ.పి.ఓ., ఎ.పి.ఎం., ఆర్.ఐ., కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు

## విజయవంతమైన సిపిఐ జిల్లా మహాసభలు

## సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి

హసన్ పర్తి, మే 28(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ హనుమకొండ జిల్లా 2వ మహాసభలు విజయవంతంగా ముగిసాయని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ కామ్రేడ్ గంగిళ్ళ లింగారెడ్డి నగర్ లో మే 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు సిపిఐ హనుమకొండ జిల్లా 2వ మహాసభలు విజయవంతంగా జరిగాయని, ఈ మహాసభలో ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేసిందని, జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ పోరాటాలు ఉధృతం చేయడంతో పాటు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా




ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైన పేదలకు అందించాలని, నగరంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాలు తరుగు పేరిట మిల్లర్లు ఒక క్వింటా ధాన్యానికి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని అన్నారు. ఈ మిల్లర్ల దోపిడీని అరికట్టి తరుగు పేరుతో కోత పెట్టిన ధాన్యానికి డబ్బులని తిరిగి రైతులకు చెల్లించాలని, అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టు, గండిపల్లి, గౌరవెల్లి వరద కాల్వను పూర్తి చేయాలని, మడికొండ రాంపూర్ లో ఉన్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని, ప్రైవేట్ హాస్పిటల్ లో విచ్చల విడి దోపిడీని అరికట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలని, రైల్వే కోచ్ పరిశ్రమకు భూములు కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం కల్పించాలని పలు తీర్మానాలు చేసిందని వాటి అమలు కోసం జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రానున్న రోజుల్లో రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు నూతన జిల్లా కౌన్సిల్ ను ప్రకటించరాని, ఏకగ్రీవంగా నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

నూతన జిల్లా కౌన్సిల్ ఎన్నిక

45 మందితో నూతన సిపిఐ జిల్లా కౌన్సిల్, 19 మందిలో జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగిందని తెలిపారు. జిల్లా కార్యదర్శిగా కర్రె బిక్షపతి, సహాయ కార్యదర్శులుగా తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులుగా సిరబోయిన కరుణాకర్, అదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, నద్దునూరి అశోక్ స్టాలిన్, ఉట్కూరి రాములు(రైతు సంఘం), కర్రె లక్ష్మణ్(వ్యవసాయ కార్మిక సంఘం), నకీర్తి ఓదెలు, భాషబోయిన సంతోష్(విద్యార్థి సంఘం), మంచాల రమాదేవి(మహిళ సమాఖ్య), జక్కు రాజు గౌడ్(ఎఐటియూసి), ఎదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, కొట్టేపాక రవి, మునగాల బిక్షపతి, నేదనూరి రాజమౌళి లతో పాటు 45 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈవిలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నేదునూరి రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్ స్టాలిన్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, ఎదునూరి వెంకట్రాజం, జక్కు రాజు గౌడ్, కొట్టేపాక రవి, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టర్కు ఫిర్యాదు



మరికల్ మండల మే28(వుదయం ప్రతినిధి): కేంద్రం లో ప్రభుత్వ భూమి కొందరు వ్యక్తులు కబ్జా చేసింద్రని బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కు కిత పూర్వకంగా సిపిఐ జిల్లా నాయకులు పి వెంకటేష్ ఫిర్యాదు చేశారు మరికల్ శివారులో గల సర్వే నెంబర్ 552 212. 215 గల భూమిని కబ్జా చేశారని ఆయన అన్నారు ముక్తల్ తహసిల్దార్ పేట ఆర్డిఓ ఇద్దరు కలిసి ఈ భూమిని కబ్జాదారులకు చేశారని ఆయన అన్నారు ప్రభుత్వ భూమి మూడు స్థలమని ఆయన అన్నారు వెంటనే కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిపై విచారణ జరిపి కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కురుమన్న ఆంజనేయులు నరసింహులు సురేఖ నాగరాజు తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



పెద్దవంగర, మే 28 (వుదయం ప్రతినిధి):వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మండలంలోని పోచంపల్లి, గంట్లకుంట, చిట్యాల గ్రామాల్లో కలెక్టర్ బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, ధాన్యం కొనుగోలు, సేకరణ రవాణా పై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి, వెంటనే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయినందున దానికనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామన్నారు. రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్, తాను స్వయంగా తిరుగుతున్నామని చెప్పారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యంపూర్తి స్థాయిలో సేకరిస్తామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దన్నారు. రుతుపవనాల రాకతో రానున్న ఒకటి, రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి, డబ్బులు త్వరగా వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా సంబంధిత శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణా తదితర అంశాలపై అధికారులు, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ వీరగంటి మహేందర్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పలు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



రామకృష్ణాపూర్/మే 28(వుదయం ప్రతినిధి) :క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనుల సమస్యల పరిష్కారానికి స్థానిక చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి హైదరాబాద్ లోని తన నివాసంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. మునిసిపాలిటీలో 50 పడకల ఆసుపత్రి, వీధి విక్రేతలకు స్థల కేటాయింపు, అబ్రహం నగర్ లోని 11 కె.వి విద్యుత్ లైన్ మార్పు, మంచిర్యాల నుండి బీజోన్ వయా మందమర్రి కి బస్సు సర్వీస్, బీజోన్ సెంటర్ నుండి కనకదుర్గ కాలనీ వరకు బీటి రోడ్డు వంటి పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించినట్లు వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కార్మికేతరులకు సైతం నామ మాత్రపు ఫీజుతో చికిత్స అందించేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను వినతి పత్రం లో కోరడం జరిగిందని అన్నారు.


# మాజీ సీఎం ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

ఆదిలాబాద్, మే28(వుదయం ప్రతినిధి): తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మాజీ సీఎం నందమూరి తారకరామారావుని టిడిపి సీనియర్ నాయకులు రాజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసే నివాళులర్పించారు. 9 నెలలోనే పార్టీని స్థాపించి. అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

# పాలకుర్తికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డీ.

## రాయపర్తి మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు అయ్యేనా??

రాయపర్తి మే 28 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి కృషి ప్రధానంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, పాలకుర్తి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరాష్ట్ర ప్రభుత్వానికి మా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలతరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, అని పేర్కొన్నారు.ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషం. ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల



విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.రాయపర్తి మండలం గత బిఆర్ఎస్ హయంలో నిరాధారణకు గురైంది.మంత్రిగా ఉన్న వ్యక్తి చేసింది ఏమీ లేదు, రాయపర్తి మండల ప్రాంత ప్రజలు కసితో ఓటు ద్వారా ఓడించారు. మండల ప్రజలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు అభివృద్ధిలో అగ్రస్థానాన్ని కల్పించాలని అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూలు కూడా రాయపర్తి మండలంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారిపై ఉన్నందువల్ల మౌలిక వసతుల విషయంలో అలాగే జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్నందువల్ల రవాణా విషయంలోనూ, రాయపర్తి మండలం డెవలప్మెంట్ జరిగి నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించినట్టు ఉంటుంది. కావున ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూటికి నూరు శాతం రాయపర్తి మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేయాలని గట్టిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు. ఈప్రాంత ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ప్రాజెక్టుకు గట్టి స్వాగతం పలుకుతూ, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# హెల్త్ సబ్ సెంటర్ ల ప్రారంభం...

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్





మెట్ పల్లి మే 28 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ తిమ్మాపూర్ గ్రామాలలో హెల్త్ సబ్ సెంటర్ లను బుధవారం ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వర్షకొండ తిమ్మాపూర్ గ్రామలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన హెల్త్ సెంటర్ లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ఆసుపత్రులపై ప్రజలకు నమ్మం ఏర్పడిందని కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం విద్యా వైద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపాలని కోరారు మహిళలకు ప్రతి మంగళవారం ఉచిత పరిక్షలు చేస్తున్నారని ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రజలకు అవసరమైన సుమారుగా 150 పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు ఆరోగ్య ఉపకేంద్రాలకు 20 లక్షలు సరిపోనందున అవసరమైన నిధులు ప్రభుత్వం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు డిఎంహెచ్వో ప్రమోద్ కుమార్ డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ డాక్టర్ అంజిత్ రెడ్డి వైద్యాధికారులు బిఆర్ఎస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ లక్ష్మీనర్సింహారావు



కోరుట్ల మే 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వోద్దినేని హరిచరణ్ రావు తండ్రి వోద్దినేని సురేందర్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను భారత రాష్ట్ర సమితి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శలో చల్మెడ లక్ష్మీనర్సింహారావు తోపాటు మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి సీనియర్ నాయకులు రత్నాకర్ రావు రాజేశ్వర్ రెడ్డి అజిత్ రావు మలికిదాసు నెల్లుట్ల ప్రభాకర్ రవీందర్ సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాల

-రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాల
-16 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నూతన భవనం.. మౌలిక వసతులు..
-కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు..
-కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్య..





సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మండలం, రుద్రారం మే 28 (వుదయం ప్రతినిధి) పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోనే రుద్రారం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను 16 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, %వీఖ% లాటిక్రేట్ సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణ ప్లాన్, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుద్రారం గ్రామ పరిధి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,. అంగన్వాడి పాఠశాల భవనాలను ఆధునిక సాంకేతికతో నిర్మించబోతున్నట్లు తెలిపారు. %వీఖ% లాటిక్రేట్ పరిశ్రమ సహకారంతో 16 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ కృతిక ద్వారా ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మూడు ఎకరాల 34 గంటల స్థలంలో 43,378 చదరపు అడుగుల విస్తీర్ణంతో 15 తరగతి గదులు, మండల పరిషత్ పాఠశాలను ఒక ఎకరా 23 గుంటల స్థలంలో 26,586 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 తరగతి గదులు నిర్మించబోతున్నట్లు తెలిపారు. వీటితోపాటు ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ కోర్టులను నిర్మించబోతున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎందుకు గ్రామంలోని తల్లిదండ్రులు పాఠశాల బృందానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. త్వరితగతిన పాఠశాల నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీటీసీలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, %వీఖ% లాటిక్రేట్ సంస్థ ప్రతినిధి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం...

శిబిరాన్ని ప్రారంభించి పరీక్షల సరళి పరిశీలన...
ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల మే 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ ఓల్డ్ హైస్కూల్ లో జగిత్యాల ఐఎంఏ కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి పరీక్షల సరళిని పరిశీలించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు వారి జీవన విధానం వ్యాయామం వాకింగ్ ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐఎ ఏ వారు క్యాన్సర్ నివారణ చర్యలపై కరపత్రం ప్రచారం వల్ల అవగాహన పెరుగుతుందిని ఈ కార్యక్రమం మంచి కార్యక్రమమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు మూఢనమ్మకాలు నమ్మవద్దని సైన్స్ ను నమ్మి ముందస్తు చికిత్స చేయడం ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యమన్నారు ప్లాస్టిక్ వాడకం నివారణ చేయడం ద్వారా క్యాన్సర్ రాకుండా ఉంటుందని రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముందస్తు పరీక్షలు ఉత్తమమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ డాక్టర్ మోహన్ రెడ్డి డాక్టర్ వజ్రాల గంగాధర్ డాక్టర్ మధు డాక్టర్ శ్రవణ్ ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ కోశాధికారి డాక్టర్ సుధీర్ ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్ మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి డాక్టర్ బాను వైద్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వాగులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కొత్తగూడ తహశీల్దార్ కె.రాజు.



కొత్తగూడ మే 28(వుదయం ప్రతినిధి ):మండలంలో కురిసిన భారీ వర్షానికి మొండ్రాయిగూడం లో కొట్టుకోపోయిన బ్రిడ్జ్ డైవర్షన్ రహదారి నీ అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి ధాన్యమును త్వరగా మిల్లులకు తరలించేందుకు చేసిన ఏర్పాట్లపై , సంబంధిత సెంటర్ ఇన్చార్జిలతో తహసిల్దార్ రాజు మాట్లాడారు ఎమ్మార్వో తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిమ్మల పరమేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి నిరోష తదితరులు పాల్గొన్నారు.

# నూతన ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపనకు 21వేల విరాళం...

ఫౌండేషన్ చైర్మన్ పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి..



రాయపర్తి మే 28 (వుదయం ప్రతినిధి):మండలం అరెగూడెం గ్రామంలో స్థానిక ఆంజినేయస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంబ శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంనికి స్థానిక నాయకుల వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 21,000 రూపాయలు విరాళం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీని వాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, %ూాజూ% వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు గాజులపాటి నర్మదా, ఐత రామ్ చందర్, చందు రామ్,స్థానిక మాజీ సర్పంచ్ పెండ్లి సుధాకర్ రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, వంగాల నర్సయ్య, తోట నర్సింగం, యోగనందం, సోమనారాయణలి తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ పద్మశ్రీ అందుకోవడం హర్షనీయం

బిఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి



హనుమకొండ, మే 28(వుదయం జిల్లా ప్రతినిధి) : మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అందుకోవడం పట్ల టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎంచుకున్న లక్ష్యం కోసం మూడు దశాబ్దాలుగా మడమతిప్పకుండా పోరాడుతున్న ఉద్యమానికి గౌరవం దక్కిందన్నారు. ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా మూడు దశాబ్దాలుగా మొక్కవోని దీక్షతో కొట్లాడిన మంద కృష్ణ ధీరుడు అని ఆయన కొనియాడారు. తన పోరాట పటిమతో ఎన్నో ప్రజా ఉద్యమాలకు మార్గదర్శిగా నిలిచిన ప్రజా ఉద్యమకారుడనన్నారు. మందకృష్ణ మాదిగ పద్మ శ్రీ అవార్డు స్వీకరించిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# 60 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదులు ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మండలం, ముత్తంగి మే 28 (వుదయం ప్రతినిధి) తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 60 లక్షల రూపాయల నిధులతో నాలుగు అదనపు తరగతి గదులు నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ముత్తంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో గల గదులు శిథిలావస్థకు చేరుకోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు గతంలో తమ దృష్టికి తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. అమెరికాకు చెందిన మిఫ్విన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు 60 లక్షల రూపాయలతో తరగతి గదులు నిర్మించేందుకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. రాబోయే కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభించి.. తరగతి గదులను అందుబాటులోకి తీసుకొని వస్తామని చెప్పారు. గదుల నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నరసింహారావు, మేరాజ్ ఖాన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలలో మహిళా సంక్షేమ శాఖ సేవలు ప్రశంసనీయం





జయశంకర్ భూపాలపల్లిమే 28(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలలో మహిళా సంక్షేమ శాఖ సేవలు ప్రశంసనీయం అని జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి జి,మల్లీశ్వరి బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు సరస్వతి పుష్కరాలలో సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం లో 3 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు అందులో 2 తప్పిపోయిన శిబిరాలు మరియు ఒక క్రచ్ కేంద్రం ర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు, 12 రోజుల పాటు 24/7 ఈ శిబిరాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ శిబిరలలో 1620 మంది గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందించడం జరిగిందని 8560 మంది చిన్నారులకు బాలామృతం అందించినట్లు 6840 మంది పిల్లలకు కురుకురే ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు అంతేకాక, పుష్కరాల సందర్భంలో తప్పిపోయిన 1120 మంది వ్యక్తులను వారి కుటుంబాలకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన మహాదేవపూర్ సీడీపీఓ రాధిక రెడ్డి కి, సూపర్ వైజర్లు ,మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది సేవల్ను ప్రశంసనీయమని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జన్నారంలో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు



జన్నారం, మే 28(వుదయం విలేకరి) జన్నారంలో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటరీ హడక్ కమిటీ సభ్యులు పురం శెట్టి శ్రీనివాస్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు ఉప్పుల విజయ్ టిడిపి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారికి గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాలు,పేద ప్రజల పడుతున్న కష్టాలు, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను చూడలేకనే ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. పేదలకు కేవలం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రారంభించి వారి కడుపు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ముత్యంపెల్లి నవీన్, ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి హరీష్,నాయకులు చంద్రమౌళి, చందు నాయక్, లచ్చన్న పాల్గొన్నారు.

# రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుంది



జన్నారం, మే 28(వుదయం విలేకరి) రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా దోచుకుంటుందని బీ ఆర్ ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శ జాడి గంగాధర్ అన్నారు. బుధవారం రోజున ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను కెసిఆర్ అన్నివిధాల అదుకొని వారి అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. వానాకాలంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలైన జిలుగులు, జనుములు, పెసర్లు వేసుకుంటారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిలుగులు, జనముల రేట్లు రైతులకు అందుబాటులో ఉండగా ఇప్పుడు వాటి ధరలను కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలు పెంచి రైతులను అన్నివిధాల ముంచుతున్నరన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించి రైతులను ఆదుకోవాలని, వరి కొనుగొలు సెంటర్ లలో ఉన్న తడిసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలన్నారు. లేని యెడల రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లమంజూరు పత్రాల ను పంపిణీ...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





కోరుట్ల మే 28 (వుదయం ప్రతినిధి) బుధవారం తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాల పంపిణీ వేములవాడ నియోజకవర్గ పరిధిలోని జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం భీమారం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పిఎస్ఆర్ గార్డెన్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు మేడిపల్లి మండలంలో సాంక్షన్ అయినవి 246 ఇందులో మంజూరి పత్రాలు పంపిణీ చేసినవి 154 భీమారం మండలం 151 సాంక్షన్ అయినవి ఇందులో మంజూరు పత్రాలు పంపిణీ చేసినవి 128 ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు జివాకర్ రెడ్డి శ్రీనివాస్ మేడిపల్లి మండల భీమారం మండల తహసిల్దార్ లు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# స్వర్ణ భారతి మండల సమాఖ్య 15వ వార్షిక మహాసభ..



రాయపర్తి మే 28 (వుదయం ప్రతినిధి ): స్వర్ణ భారతి మండల సమైక్య 15వ వార్షికోత్సవ మహాసభ ఈు నిర్వహించారు. బుధవారం మండల కేంద్రం లోని మండల సమైక్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తాళ్లపల్లి అమరావతి అధ్యక్షతన సమావేశంలో మండల సమాఖ్య యొక్క ప్రగతి నివేదిక ఆర్థిక నివేదికలు సమర్పించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం 2024 -25 గాను మండల సమాఖ్య కు మూడు లక్షల ఇరవై వేల రూపాయలు లాభం రావడం జరిగింది. స్నేహ సంఘాలు, ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు లింకేజ్, ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్, వ్యవసాయం వ్యవసాయతర కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం రాపాక కిరణ్ కుమార్, సీసీలు దేవేంద్ర, అనిత, పావని, వినోద, యాదగిరి, మండల సమాఖ్య పాలకవర్గం అభేద, మమత, అకౌంటెంట్ శైలజ, ఆపరేటర్ శారద, ఎఫ్ పి సి చైర్మన్ మమత, వివో ఏలు, వివో అధ్యక్షురాలు, కార్యదర్శులు పాల్గొన్నారు

# ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దేందుకు క్రృషి

-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
-ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడి
-సీఎం, డిప్యూటీ సీఎం చిత్ర పటాలకు క్షీరాభిషేకం
-అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్





హనుమకొండ, మే 28(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు క్రృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగానే రూ.200 కోట్లతో నియోజకవర్గానికి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసిందన్నారు. ఈసందర్భంగాసీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. హనుమకొండ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు. పశ్చిమ నియోజవర్గానికి మరో రెండు కీలక అభివృద్ధి సంబంధించిన జీఓలను ప్రభుత్వం మంజూరు చేసిందని వాటికి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని అన్నారు. ప్రజలు ప్రతిపక్షాలకు పదేండ్లు పట్టం కడితే అభివృద్ధి చేయని వారు కొడిగుడ్డుమీదా ఈకలు పీకే పనిలో ఉన్నారని విమర్శించారు. ప్రతిపక్షాలు పదేండ్లలో చేయని అభివృద్ధిని 15 మాసాల్లో చేసి చూపించామని చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి పై చర్చికు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు ఈ.వి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు. జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ,బ్లాక్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి,సంపత్ యాదవ్,అంబేద్కర్ రాజు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంఘ సేవల్లో యువత ముందుకు రావాలి.

-ఘనంగా నేతాజీ పురుషుల పొదుపు సంఘం సిల్వర్ జూబ్లీ మహోత్సవం.



నర్సంపేట మే 28. (వుదయం ప్రతినిధి) గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని ఈ క్రమంలో సంఘాలు మరింత అభివృద్ధి చెందాలంటే యువత సంఘానికి సేవలు అందించడానికి ముందుకు రావాలని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నీల రవీందర్,ప్రస్తుత అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో గల నేతాజీ పురుషుల పొదుపు సంఘం 25 వ వార్షికోత్సవం సిల్వర్ జూబ్లీ మహోత్సవం కార్యక్రమం సంఘం అధ్యక్షుడు పెండ్యాల మల్లేశం అధ్యక్షతన సంఘం కార్యాలయం వద్ద జరిగింది. ముందుగా సంఘ 2024-25 వార్షిక ఆదాయ వ్యయాల నివేదికలను సంఘం అధ్యక్షుడు మల్లేశం,గణకుడు ధూపటి వెంకటేశ్వర్లు ప్రవేశ పెట్టారు. 1996లో వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్య అతిథిగా వల్లుబెల్లి రంగారెడ్డి స్థాపించగా అనేక ఒడుదొలుగులతో నేడు ఉత్తమ సంఘంగా రజతోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం అని సంఘం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్య అతిదులుగా హాజరైన నీల రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు అంటే ఒక బంగారుబాతులాంటివని కాపాడుకోవాల్సిన బాధ్యత సభ్యులే అని పేర్కొన్నారు. సభ్యులు సంఘాలను పునాదులుగా ఉంటే తల్లిదండ్రుల పాత్ర పాలకవర్గ సభ్యులు పోషించాల్సి ఉంటున్నదన్నారు. సహకార వికాస సంస్థ ఎలాంటి లాబార్జిత పొందకుండా సేవలు అందిస్తున్నదని సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు వల్లుబెల్లి రంగారెడ్డి,సంఘ ఉపాధ్యక్షులు గంగిడి రాజిరెడ్డి పాలకవర్గ సభ్యులు చిట్టోజు రాము, పంజాల భాస్కర్, వల్లుబెల్లి మోహన్ రెడ్డి, మిట్టగడపల సాంబయ్య,అన్నం లింగారెడ్డి,ఓదెల రవి,మెరుగు రాజు, ఒద్దుల బుచ్చిరెడ్డి, వంగపెల్లి కమలాకర్ రెడ్డి, మిట్టగడపల బాబు,మాజీ అధ్యక్షులు నరహరి కట్టారెడ్డి, సాంబరాతి శ్రీనివాస్, చిట్టోజు రమణ చారి,పెండ్యాల మల్లేశం,సాంబరాతి రమేష్, చిట్టోజు రాము,గంగిడి రాజిరెడ్డి, వ్యవస్థాపక పాలకవర్గం లింగాల నరసయ్య, దొడ్డ జయపాల్ రెడ్డి,మాజీ వ్యవస్థాపక పాలకవర్గం సభ్యులు,సమితి పరిది సంఘాల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,ప్రభాకర్,రాయరాకుల రమేష్,బాబు,సమితి గణకుడు రమణాచారి,సభ్యులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నిక.

నేతాజీ పురుషుల పొదుపు సంఘం 2025-26 సంవత్సరానికి గాను అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికల కోసం ఎన్నికల అధికారి కందుల శ్రీనివాస్ గౌడ్ చేపట్టగా అధ్యక్షులుగా అన్నం లింగారెడ్డి,ఉపాధ్యక్షులుగా మేర్గు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్,సంఘం అధ్యక్షుడు మల్లేశం,ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి పాలకవర్గం పాల్గొన్నారు.

# నూతన ధ్వజస్తంభం,విగ్రహా ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి మే 28 (వుదయం ప్రతినిధి):మండలం ఆరెగూడెం గ్రామంలో గ్రామస్తుల శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్టాత్మన కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు, డైరెక్టర్ పెల్లి మహేందర్ రెడ్డి, మండల నాయకులు ఆకుల సురేంద్రరావు, ఉల్లెంగల నర్సయ్య , మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగ్గులోతు శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అదిరిపోయిన విద్యుత్ శాఖ అధికారుల ఆలోచన



నిజాంసాగర్, మే 28 (వుదయం ప్రతినిధి): తరచూ పంట పొలాల వద్ద ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల కాపర్, ఆయిల్ చోరీ ఘటనల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారుల వినూత్న ఆలోచన విధానం అదిరిపోయింది అంటూ నిజాంసాగర్ మండల రైతాంగం శభాష్ అంటున్నారు. పోలీసులు, ట్రాన్స్?కో అధికారులు వినూత్నంగా ఆలోచించారు. ట్రాన్స్?ఫార్మర్లకు చుట్టూ ఇనుప గ్రిల్ తో వెల్డింగ్? చేయిస్తున్నారు. ఎస్సై శివకుమార్, విద్యుత్? శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అచ్చంపేట శివారులో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్?ఫార్మర్?ను తెరవడానికి వీలు లేకుండా ఇనుప రాడ్లతో వెల్డింగ్? చేయించారు. తద్వారా ఆయిల్?, కాయిల్స్? చోరీని నివారించవచ్చని వారు పేర్కొన్నారు. మిగితా రైతులు సైతం తమ పొంటపొలాల వద్ద ఉన్న ట్రాన్స్?ఫార్మర్లను రక్షించేలా ఇలా చేయించుకుంటే చోరీలను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో లైన్? ఇన్?స్పెక్టర్? శీను, లైన్?మన్? షేరు తదితరులున్నారు.

# గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి



జన్నారం, మే 28(వుదయం విలేకరి) ఇంధనపల్లి పంచాయతీ కార్యదర్శి ఎర్రోజుల చంద్రమౌళి బుధవారం రోజు ఉదయం గుండెపోటు తో మృతి చెందారు. గత రెండు సంవత్సరాలుగా ఇంధనపెల్లి పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న చంద్రమౌళి గ్రామ ప్రజలతో అధికారులతో కలివిడిగా ఉండేవారని గ్రామస్తులు తెలిపారు. గత వారం రోజులుగా సరస్వతి పుష్కరాలలో విధులు నిర్వహించాడని, సంవత్సరం కాలం నుండి గ్రామపంచాయతీలకు ఎటువంటి నిధులు రాకపోవడంతో తన సొంత డబ్బులు ఖర్చుపెట్టడం తో తనకు రావాల్సిన బిల్లులు పెండింగ్ లో ఉండడంవల్ల ఆర్థిక ఇబ్బందుల తాళలేక ఆందోళనకు గురై గుండెపోటుతో మృతి చెందడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు. కాగా చంద్రమౌళి కి భార్య పద్మ, కుమారుడు ఉదయ్, కూతురు మేఘన ఉన్నారు.

# రైతుల భూముల జోలికొస్తే ఖబడ్దార్ :

-బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి



బెల్లంపల్లి, మే28 (వుదయం ప్రతినిధి)పేద రైతుల భూముల పై కన్నేసి వారిపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తే, వారి భూముల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అటవీశాఖ అధికారులను హెచ్చరించారు. వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి నాయకులతో కలిసి చామనపల్లి గ్రామంలో పర్యటించి రైతుల భూములను పరిశీలించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోనీ సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు. ఆ భూముల్లో విద్యుత్ మోటార్లు, స్తంభాలు, బోర్లు వేసుకొని వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పట్టా పాసు పుస్తకాలు ఇచ్చిందని, లోన్లు, రుణమాఫీ చేసిందని అన్నారు. 1997లోనే ఫైనల్ పట్టా ఇచ్చిందని అయిన గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖ కు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు. అటవీశాఖ అధికారుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట మంత్రి సీతక్క ఇటీవల జిల్లాలో పర్యటించిన సందర్భంగా రైతుల జోలికి పోవద్దని అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినా ఖాతరు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, రైతులు బానయ్యా, లింగయ్య, పర్వతాలు, లక్ష్మణ్, విజయ్, బాధిత రైతులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి : బోనకల్లు ఎస్ ఐ వెంకన్న



మధిర మే 28 (వుదయం ప్రతినిధి) : నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని బోనకల్లు ఎస్ ఐ. వెంకన్న అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ రహెమాన్ పర్యవేక్షణలో వ్యవసయశాఖ (ఏఓ) వినయ్,(ఏఇఓ) హరికృష్ణతో కలసి మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో సంయుక్తంగా అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు,పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు,డెలివరి చలాన్లను,మార్కెటింగ్ అగ్రిమెంట్,వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్,లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారింవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# స్పందించిన సింగరేణి యాజమాన్యం.. మంచినీటి పైపులు బిగించారు.



రామకృష్ణాపూర్/మే 28 (వుదయం ప్రతినిధి) క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ నాలుగవ వార్డు ఆర్కే ఫోర్ గడ్డ ఏరియా శాంతినగర్ కాలనీలో సింగరేణి యాజమాన్యం గత కొన్ని సంవత్సరాల క్రితం వేసిన మంచినీటి పైపులైను తుప్పు పట్టి మంచినీటిలో మురుగు నీరు కలుస్తుందని కాలనీవాసులు సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రం అందించారు. స్పందించిన సింగరేణి యాజమాన్యం బుధవారం నూతన మంచినీటి పైపులను అమర్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకుబ్ ఆలీ సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, తిరుపతి, కుమారస్వామి, రాజేశ్వరి, గంగరాజు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దావఖానా ను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ రవి రాథోడ్



పెద్దవంగర, మే 28 (వుదయం ప్రతినిధి): మండలంలోని అవుతాపురం పల్లె దావఖాను మహబూబాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ రవి రాథోడ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, రిపోర్టులను పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది అందిస్తున్న సేవలపై డీఎంహెచ్ఓ ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సిబ్బంది సేవలందించాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ దావఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. వచ్చే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పల్లె దావఖానా వైద్యాధికారి సబితా పలు సౌకర్యాల గురించి డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై ఆయన సానుకూలంగా స్పందించి, త్వరలోనే వసతుల కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోత్స్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



నారాయణపేట టౌన్ మే 28 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలను టిడిపి పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు రాజకీయరంగంలో అటు సినీ రంగంలో సాటిలేని మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని 2పర్యాయాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి హయం లో బడుగు బలహీన వర్గాలకు చేయూతతో పాటు కూడుగూడు నందించి తెలుగోడి ఘన కీర్తిని నలు దశల చాటిన మహానీయుడని ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొవాలని అన్నారు. అనంతరం శక్తి పీఠంలో పేదలకు మిఠాయి లతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవ, మహేందర్, పెంటయ్య, భీమన్న, యాబన్న చౌదరి, వద్ది నారాయణ, కిష్టప్ప, రమేష్, భోజప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కూపన్ లను పక్కదారి...

భద్రాచలం, సారపాక ప్రాంతాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల పేరిట... ఇసుక అక్రమ రవాణా

వాటిని అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా.. ఇండ్ల నిర్మాణాలకి ఇసుక ట్రాక్టర్ లు ఎలా వెళ్తున్నాయి




మే 28 (వుదయం ప్రతినిధి): పినపాక నియోజకవర్గం బూర్గుంపహాడ్ మండలం సోంపల్లి గ్రామ ఇసుక ర్యాంప్ నుండి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పేరిట సి సి రోడ్ల నిర్మాణం కొరకు కూపన్ ల ద్వారా ట్రాక్టర్ లకు ఇసుకను లోడ్ చేసుకోని, వాటికీ గ్రీన్ మ్యాట కట్టుకొని, ప్రభుత్వ బ్యానర్ లు పెట్టుకోని, భద్రాచలం, సారపాక పరిసర ప్రాంతాలకు ఇసుక రవాణా జరుగుతుంది. అయితే ఈ ఇసుక కూపన్ లు బూర్గుంపహాడ్ తాసిల్దార్ కార్యాలయం నుండి సోంపల్లి గ్రామ సెక్రెటరీకి అందజేసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయవలసి ఉంది. కానీ దీనికి భిన్నంగా అభివృద్ధి కార్యక్రమాలకి వాడవలసిన ఇసుక కూపన్ లను పక్కదారి పట్టిస్తూ కొంతమంది గృహ నిర్మాణాలకు, వారి సొంత అవసరతలకు వాడుతున్నారానే ఆరోపణలు మండల వ్యాప్తంగా వినపడుతున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభుత్వ అధికారుల చేతుల నుండి ఇసుక కూపన్ లు ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి ఎలా వెళ్తున్నాయనే అనుమానాలను ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భద్రాచలం, సారపాక ప్రాంతాలకు అభివృద్ధి కార్యక్రమాల పేరిట వెళ్ళవలసిన ఇసుక ట్రాక్టర్లు వేరే ప్రాంతానికి ఎలా వెళ్తున్నాయి అని సందేహాలు కూడా మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక ట్రాక్టర్లు నడవవలసి ఉండగా, రాత్రి 8 గంటలు దాటిన తర్వాత కూడా వెళ్తుండడంతో ఈ వ్యవహారం అంతా అధికారుల సహాయ సహకారాలతోనే నడుస్తుందనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా బూర్గంపాడు మండల రెవెన్యూ అధికారులు కూపన్ల పేరిట జరిగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలకు కోరుకుంటున్నారు.

# ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, మే 28,(వుదయం ప్రతినిధి), విశ్వవిఖ్యత నట సార్వభౌమ, భారతరత్న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహా నాయకుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కోలన్ వీరేందర్ రెడ్డి, రాఘవేంద్ర రావు, రవి కిరణ్, సీనియర్ నాయకులు వెంకట సుబ్బారావు, బొబ్బ శ్రీనివాస్, నరేంద్ర చౌదరి, సాంబ శివారెడ్డి, డాక్టర్ రాజు, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, కార్పొరేషన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాహనాలను సీజ్ చేస్తాం

నిర్మల్, మే28వుదయం ప్రతినిధి): సరైన ధ్రువపత్రాలు లేకుంటే వాహనాలను సీజ్ చేస్తామని నిర్మల్ జిల్లా ఏఎస్పీ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం దస్తురాబాద్ మండలంలోని అకొండ పేట గ్రామంలో పోలీసులు కాంటాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# బిజినెస్

## లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్..!

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు సగటు సామాన్యుడు ఈవీ వాహనాల వినియోగానికి ముందుకు వస్తున్నాడు. అయితే ఈ ఈవీ వాహనాల్లో చాలా మంది ఈవీ స్కూటర్లనే కొనుగోలు చేస్తున్నారు. కానీ తాజాగా మార్కెట్‌లో ఈవీ బైక్‌లు సరసమైన ధరల్లో లాంచ్ కావడంతో వాటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగేసంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూసింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటర్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1o, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి చార్జ్ చేస్తే 100 కి.మీ.లేజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది. ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 శ్రీన్‌ఎం టార్క్ తో 7.5 కేడబ్ల్యూహెచ్ అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగతంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 – 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 110 కి.మీ



పరిధిని అందిస్తుంది. ఈ బైక్‌ను 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్లాస్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు చార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైక్‌కు 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.

## పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు..



క్లిష్టమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం జనవరి 28న మొదలు కాగా.. తాజాగా అది విజయవంతంగా ముగిసిందని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రకటించారు. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా ముగిసింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్ వంటి కీలక ఖనిజాలు ఉన్నాయి. ఖనిజ సంపదలో కీలకమైన మైలురాయిను విజయవంతంగా అధిగమించింది భారత ప్రభుత్వం. తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధిని సాధిస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లిష్టమైన ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం విజయవంతంగా ముగిసింది. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా జరిగింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్, అరుదైన భూమి మూలకాలు, వనాడియం వంటి కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలు ఉన్నాయి. మొదటిసారిగా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో విస్తరించి ఉన్న పొటాష్, హాలైట్ ఉన్నాయి. దీనితో, కేంద్ర ప్రభుత్వం వేలం వేసిన మొత్తం బ్లాకుల సంఖ్య 34కి చేరుకుంది. భారత సర్కార్ తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ఇది దేశీయ పొటాష్ వనరులను వెలికితీయడంలో ఒక ప్రధాన ముందడుగుగా నిలుస్తుంది. దీంతో దేశంలో పొటాష్ మైనింగ్‌ను ఉత్ప్రేరకపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, వ్యవసాయ రంగానికి మద్దతును బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మైలురాయి రాజస్థాన్ రాష్ట్రంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాక్ యొక్క మొట్టమొదటి విజయవంతమైన వేలాన్ని కూడా సూచిస్తుంది. దేశంలో కీలకమైన ఖనిజాల అన్వేషణపై కూడా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. దేశంలో కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా కీలక ఖనిజ బ్లాకులను క్రమం తప్పకుండా వేలం వేస్తోంది. ఇప్పటివరకు వేలానికి ఉంచిన 55 కీలక ఖనిజ బ్లాకులలో 5 విడతలుగా మొత్తం 34 బ్లాకులను విజయవంతంగా వేలం పూర్తి చేశారు. మఖ్యమైన అంశం ఏమంటే, దేశంలో కీలకమైన ఖనిజ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి కోసం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రారంభించింది.

కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి వేలంపాటలలో పరిశ్రమ వాటాదారుల విలువైన భాగస్వామ్యం, ఇతర చొరవలను మంత్రిత్వ శాఖ గుర్తించింది. కాగా, ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ అంశంపై విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## మళ్లీ తగ్గిన బంగారం ధర..



పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. మన దేశంలో బంగారానికి ఎప్పుడూ డిమాండ్ ఎక్కువే.. ఇక పండుగలు, పెళ్లిళ్లు, ప్రత్యేక రోజులు ఇలా శుభకార్యం ఏదైనా సరే..చాలా మంది గోల్డ్ కొనుగోలు చేస్తుంటారు. అందుకే ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకుంటున్న రెండో దేశంగా భారత్ రికార్డులు సృష్టిస్తోంది. అయితే, ఇటీవలి కాలంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి.. పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి.

మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. భారతదేశం బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో తగ్గాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,747లు కాగా, అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.8,934లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,310లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.

## ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు భారీ దెబ్బ




ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఒజిఎల్)కు మహారాష్ట్ర రవాణా శాఖ ఊహించని షాక్ ఇచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు ఇచ్చిన 5,484 ఎలక్ట్రిక్ బస్సుల టెండర్‌ను రద్దు చేసింది. రూ.10 వేల కోట్ల విలువైన ఈ కాంట్రాక్టులో బస్సుల సరఫరాలో ఆలస్యం జరగడంతో ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. గడువులోగా బస్సులు డెలివరీ చేయకపోవడంతో టెండర్ రద్దు చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. 2024 జనవరిలో ఒలెక్ట్రాతో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 2,000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉందన్నారు. వీటితో ప్రజలకు సేవలందించాలనుకున్నామన్నారు. కానీ ఇప్పటి వరకు ఓలెక్ట్రా కేవలం 220 బస్సులను మాత్రమే అందించిందని ఓ వార్త సంస్థతో పేర్కొన్నారు. ”2025 మే వరకు కనీసం 1200 బస్సులను అందిస్తారని భావించాము. ఇంకెంత కాలం ఎదురు చూడాలి. ఇప్పటికే పలు సార్లు నోటీసులు జారీ చేశాము. కాంట్రాక్టు రద్దు కోసం లీగల్ సలహా తీసుకుంటున్నాము.’ అని సర్నాయక్ వెల్లడించారు. మహారాష్ట్ర రవాణ శాఖ నుంచి భారీ కాంట్రాక్టు రద్దు అయ్యిందన్న వార్తలతో ఒలెక్ట్రా షేర్ భారీగా పతనమయ్యింది. ఇంట్రాడేలో ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కొంత కోలుకుని తుదకు 6.65 నష్టంతో రూ.1,255.90 వద్ద ముగిసింది. విద్యుత్ బస్సుల సరఫరాలో విఫలమైన ఒలెక్ట్రాకు ఏడు సార్లు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఒప్పంద ఉల్లంఘనలు, ఆలస్యం కారణంగా సుమారు రూ.4 కోట్ల జరిమానాలు కూడా విధించారనే రిపోర్టులు ఆ కంపెనీ షేర్‌పై ప్రతికూలతను పెంచాయి.

## ఎల్‌ఐసి ఫలితాలు భళా..

ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 38 శాతం వృద్ధితో రూ.19,013 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.13,763 కోట్ల లాభాలు ప్రకటించింది. మంగళవారం వెల్లడించిన ఆర్థిక ఫలితాల రిపోర్ట్ సందర్భంగా డివిడెండ్‌ను ప్రకటించింది. 2024-25కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.12 డివిడెండ్‌ను అందించాలని ఆ సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నిర్ణయించారు. ఇందుకు రికార్డ్ తేదిని జులై 25గా ప్రకటించారు.




గడిచిన క్యూ4లో ఎల్‌ఐసి నికర ప్రీమియం ఆదాయం రూ.1.47 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. ఇంతక్రితం ఏడాది ఇదేసమయంలో రూ.1.52 లక్షల కోట్లుగా ఉంది. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 18 శాతం వృద్ధితో రూ.48,151 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2023-24లో రూ.40,676 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.8,53,707 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన 2024-25లో రూ.8,84,148 కోట్లకు చేరింది.

## 13 శాతం పెరిగిన ఎన్‌ఎండీసీ లాభం

ప్రభుత్వ రంగంలోని ఎన్‌ఎండీసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చక్కటి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ.23,668 కోట్ల టర్నోవర్‌పై రూ.6,693 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే టర్నోవర్ 11 శాతం, నికర లాభం 13 శాతం పెరిగాయి. మార్చి 31తో ముగిసిన నాలుగో త్రైమాసికంలోనూ కంపెనీ రూ.7,444 కోట్ల టర్నోవర్‌పై రూ.1,496 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే టర్నోవర్ ఎనిమిది శాతం పెరిగినా, నికర లాభం నామమాత్రంగా రెండు శాతం మాత్రమే పెరిగింది. అయినా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు ఒక్కో షేరుపై రూపాయి చొప్పున తుది డివిడెండ్‌గా చెల్లించాలని ఎన్‌ఎండీసీ బోర్డు సిఫారసు చేసింది. ఇంతకు ముందు చెల్లించిన రూ.2.3 మధ్యంతర డివిడెండ్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటే 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ ఒక్కో షేరుపై రూ.3.3 చొప్పున డివిడెండ్ చెల్లించినట్టవుతుంది. రూపాయి ముఖ విలువ ఉన్న ఒక్కో షేరుపై ఇది 330 శాతానికి సమానం.

# జాతీయం – అంతర్జాతీయం




## కర్నాటకలో ఇద్దరు ఎంఎల్‌ఏలపై బిజెపి బహిష్కరణ వేటు

బెంగళూరు: కర్నాటకలో బిజెపి సొంత పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్‌ఎలపై వేటు వేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నందుకు ఎస్‌టి సోమశేఖర, ఎ శివకుమార్ హెబ్బార్‌లను ఆరేళ్ల పాటు పార్టీనుంచి బహిష్కరించినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బివై విజయేంద్ర మంగళవారం విలేఖరులకు చెప్పారు. సుదీర్ఘ చర్చ అనంతరం పార్టీ హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఇద్దరు బిజెపి ఎంఎల్‌ఎలను బహిష్కరిస్తూ ఆ పీర్టీ తీసుకున్న నిర్ణయాన్ని కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ విమర్శించారు.సోమశేఖర యశ్వంత్‌పూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుండగా, శివకుమార్ యెల్లాపూర్ నియోజకవర్గం ఎంఎల్‌ఏగా ఉన్నారు. 2019లో హెచ్‌డి కుమారస్వామి నేతృత్వంలోని కాంగ్రెస్‌జెడి(ఎస్) సంకీర్ణ ప్రభుత్వాన్ని కూలదోసి యెడ్యూరప్ప నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కడానికి తోడ్పడిన 18 మంది కాంగ్రెస్, జెడి(ఎస్) ఎంఎల్‌ఎలలో ఈ ఇద్దరు ఉన్నారు.ఈ ఇద్దరూ 2023అసెంబ్లీ ఎన్నికల్లోబిజెపి టికెట్‌పై గెలుపొందారు కానీ తర్వాత కాంగ్రెస్ పార్టీతో సన్నిహితంగాప్రారంభించారు. ఇద్దరూ పార్టీ ఆదేశాలను ధిక్కరించడమే కాకుండా పార్టీ సమావేశాలకు హాజరు కావడం కూడా మానేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. తమ తప్పులను సరిదిద్దుకోవడానికి ఈ ఇద్దరికి చాలా అవకాశం ఇచ్చామని, అయితే వారు పార్టీ హెచ్చరికలను పట్టించుకోలేదని, అందుకే చివరికి వారిని పార్టీనుంచి బహిష్కరించినట్లు విజయేంద్ర చెప్పారు. ఈ ఇద్దరి కార్యకలాపాలపై పార్టీ రాష్ట్ర కోర్ కమిటీలో చర్చించామని, కేంద్ర పార్టీ హైకమాండ్‌కు కూడా వారి గురించి తెలియజేయడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

## ఇజ్రాయిల్ నరమేధానికి 600 రోజులు

గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు బుధవారంతో 600 రోజులకు చేరుకుంటాయి. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ చేస్తున్న విధ్వంసక దాడులు ముగించాలని ఒత్తిడి పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఈ నెల 30, 31, జూన్ 1 తేదీల్లో నిరసనలు చేపట్టాలని హమాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరింది. 'గాజా ప్రజలపై జరిగిన మారణహోమం, ఆకలి నేరాలు ఖండించడానికి, తిరస్కరించడానికి, గాజా, జెరూసలేం, పవిత్రమైన అల్–అక్సా మసీదుకు సంఘీభావంగా ప్రపంచవ్యాప్తంగా నిరసనల్లో పాల్గొనండి' అని ఈ ప్రకటనలో తెలిపింది. గాజా స్ట్రిప్‌పై దురాక్రమణ, మారణహోమం, ఆకలి చావులకు వ్యతిరేకంగా అన్ని రకాల నిరసన చర్యలను తీవ్రతరం చేయాలని కూడా కోరింది. 2023 అక్టోబర్ 7న గాజాపై ఇజ్రాయిల్ తన క్రూరమైన దాడిని ప్రారంభించింది. అప్పట్నుంచి నిరవధికంగా వైమానిక, భూతల దాడులకు పాల్పడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటి వరకూ 54 వేల మందికిపైగా మరణించారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే. మరో 12,31,100 మంది గాయపడ్డారు. గాజాలో 90 శాతం మంది ప్రజలు నిరాశ్రయులుగా మారారు. గాజాపై దాడులు చేయడంతోపాటు ఆ ప్రాంతానికి అందుతున్న ఆహారం, వైద్యం, మానవతా సహాయాన్ని ఇజ్రాయిల్ అడ్డుకుంటోంది. పౌరులపై యుద్ధ నేరాలకు పాల్పడినందుకు అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) వద్ద మారణహోమం కేసును కూడా ఇజ్రాయిల్ ఎదుర్కొంటోంది.

## పరస్పర సహకారం, సమన్వయం అవశ్యం




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించే అధిక టారిఫ్‌ల ప్రభావం నుండి తప్పుకునేందుకు, తమ వాణిజ్య ఆధారిత ఆర్థిక వ్యవస్థలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆసియాన్ దేశాల నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఆసియాన్ వార్షిక సదస్సు రెండో రోజైన మంగళవారం నాడు ఆసియాన్ నేతలు చైనాతో, గల్ఫ్ సహకార మండలి (జిసిసి)నేతలతో సమావేశమయ్యారు. ఆసియాన్‌కు ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆసియాన్ %–% జిసిసి సదస్సును ప్రారంభిస్తూ, ఈ రెండు గ్రూపుల మధ్య పటిష్టమైన సంబంధాలు సహకారాన్ని పెంచుకోవడానికి, ఎదురు దెబ్బలు తగిలినా తిరిగి కోలుకోవడానికి, సుస్థిరమైన సంక్షేమాన్ని సాధించడానికి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. రోజురోజుకు మరింత సంక్లిష్టమవుతున్న ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితి పెరిగిపోతోందని, భౌగోళిక, రాజకీయ సవాళ్లు పెరిగిపోతున్నాయని, అటువంటి పరిస్థితుల్లో ఆసియాన్ %–% జిసిసి భాగస్వామ్యానికి ప్రాముఖ్యత గతంలో ఎన్నడూ లేనంతగా వుందన్నారు. వాణిజ్య టారిఫ్‌లపై అమెరికాతో కుదుర్చుకునే ఏ ద్వైపాక్షిక ఒప్పందాలైనా అవి పరస్పర ఆర్థిక వ్యవస్థలను దెబ్బ తీసేవిగా వుండరాదని ఒక అవగాహనకు వచ్చినట్లు అన్వర్ తెలిపారు.సోమవారం కౌలాలంపూర్ చేరుకున్న చైనా ప్రధాని లీ కియాంగ్ మంగళవారం ఆసియాన్, జిసిసి సమావేశంలో పాల్గొన్నారు. చైనా, ఆసియాన్, జిసిసి మధ్య వాణిజ్య, పెట్టుబడుల సంబంధాలు మరింత విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏకపక్షవాదం, రక్షణ వాదం పెరిగిపోతున్న వేళ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంతో సాగుతున్న తరుణంలో చైనా, ఆసియాన్, జిసిసి దేశాలు పరస్పరం సమన్వయాన్ని బలోపేతం చేసుకోవాల్సి వుందని లీ పిలుపిచ్చారు.

## చైనా సాయంతో మూతపడిన ఎయిర్‌బేస్ పునరుద్ధరణ

చైనా సాయంతో రంగ్‌పూర్ డివిజన్‌లోని రెండో ప్రపంచయుద్ధం నాటి లాల్‌మోనిర్‌హట్ ఎయిర్ బేస్‌ను పునరుద్ధరించాలని బంగ్లాదేశ్ ఆలోచిస్తున్నట్లు వస్తున్న వార్తలు భారత ప్రభుత్వ వర్గాలు ఆందోళనకు గురయ్యేలా చేస్తున్నాయి. ఎందుకంటే ఇప్పటికే మూతపడిన ఈ ఎయిర్‌బేస్‌ను పునరుద్ధరించడమంటే భారత్ ముంగిట చైనా మిలిటరీ అడుగు పెట్టడానికి అవకాశం కల్పించడమే అవుతుంది. భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుకు 20 కిలోమీటర్ల లోపే ఈ బేస్ ఉంది. అంతేకాదు, ఏడు ఈశాన్య రాష్ట్రాలను దేశంలోని ఇతర భాగాలతో అనుసంధానం చేసే 22 కిలోమీటర్ల మేర ఉండే సిలిగురి కారిడార్‌కు 20 కిలోమీటర్లకన్నా తక్కువ దూరంలోనే ఈ బేస్ ఉండడం కూడా భారత ప్రభుత్వ వర్గాల ఆందోళనకు కారణమవుతోంది.

' చికెన్ నెక్'గా పిలవబడే ఈ కారిడార్‌కు పశ్చిమాన నేపాల్, ఉత్తరాన భూటాన్ సరిహద్దులుగా ఉన్నాయి. ఈ రెండు దేశాలతో భారత్ సంబంధాలు స్థిరంగానే ఉన్నాయి కానీ ఇటీవలి కాలంలో నేపాల్‌లో 2018లో రద్దయిన రాచరిక వ్యవస్థను తిరిగి పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతుండడం కాస్త ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక వేళ చైనా గనుక లాల్‌మోనిర్‌హట్ బేస్‌ను పునరుద్ధరించడానికి నిధులు సమకూర్చిన పక్షంలో ఒప్పందంలో భాగంగా చైనా అక్కడ యుద్ధ విమానాలు, నిఘా పరికరాలు లాంటి మిలిటరీ ఆస్తులను అక్కడ ఉంచడానికి వీలు కలుగుతుంది. ఈ ఆందోళనల దృష్ట్యా భారత్ ఉత్తర త్రిపురలోని కౌలాషహర్ లో ఉన్న మూడు దశాబ్దాల నాటి పౌర విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని నుకొంటోంది. ఈ విమానాశ్రయం పౌర విమానాల వినియోగానికి వీలుగా ఉంటూనే ఈశాన్య రాష్ట్రాల్లోని మిగతా విమానాశ్రయాల మాదిరిగా అత్యవసర సమయాల్లో యుద్ధ విమానాలు, ఇతర విమానాల రాకపోకలకు, ఇంధనం నింపుకోవడానికి ఉపయోగించే వీలు ఉంటుంది. పెద్దగా ఉపయోగించని ఈ విమానాశ్రయాన్ని తిరిగి చైతన్యం చేయడం కేవలం బంగ్లాదేశ్ చర్యకు ప్రతిస్పందనే కాదు, ఆ దేశానికి ఓ హెచ్చరిక కూడా అవుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులో మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం గద్దె దిగినప్పటినుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనిస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా ఆ ప్రభుత్వం ఇప్పటికీ బంగ్లాదేశ్‌లో ఎన్నికల తేదీలను ప్రకటించలేదు సరికదా, భారత ప్రభుత్వంతో స్నేహంగాఉండడం కూడా లేదు. పైగా పాక్, చైనాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిండడం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో భారత సరిహద్దులకు అత్యంత చేరువలోని ఎయిర్‌బేస్‌ను పునరుద్ధరించడానికి చైనా సాయం అందించడం మనకు ఆందోళన కలిగించే అంశమే.



## భారత్‌తో శాంతి చర్చలకు సిద్ధమన్నపాక్ ప్రధాని

భారత్‌తో శాంతి చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని, కాశ్మీర్, నీటి సమస్యలతో సహా అన్ని వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నామని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు. వాణిజ్యం, ఉగ్రవాదంపై కూడా చర్చించాలనుకుంటున్నట్లు తెలిపారు. నాలుగు దేశాల పర్యటనలో భాగంగా టర్కీ నుండి ఇరాన్ రాజధాని టెహరాన్ చేరుకున్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టెహరాన్‌లో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెషికాన్‌తో చర్చలు జరిపారు. అనంతరం ఆయనతో కలిసి పత్రికా సమావేశంలో పాల్గొన్న షరీఫ్ శాంతి కోసం భారత్‌తో చర్చలకు సిద్ధమని చెప్పారు. ఒకవేళ భారత్ యుద్ధానికే సిద్ధమైతే తాము కూడా తమ దేశాన్ని రక్షించుకోవడానికి సిద్ధమేనని తెలిపారు. శాంతిని కోరుకుంటున్నామన్న మా ప్రతిపాదనను అంగీకరిస్తే మేం నిజాయితీగా, సీరియస్‌గా శాంతిని కోరుకుంటున్నామని వారికి చూపిస్తామని అన్నారు. పాక్, ఇరాన్ ప్రతినిధి

## ఉక్రెయిన్ డ్రోన్ల దాడిని అడ్డుకున్నాం

రష్యాపై ఉక్రెయిన్ పెద్దయేత్తున జరిపిన డ్రోన్ల దాడిని తాము ఎదుర్కొన్నామని రష్యన్ అధికారులు బుధవారం తెలిపారు. దీని కోసం రెండు మాస్కో విమానాశ్రయాలోని విమానాలను నిలిపివేయవలసి వచ్చిందని పేర్కొన్నారు. మంగళవారం అర్ధరాత్రి వరకు మూడు గంటల్లో ఆరు వేర్వేరు ప్రాంతాలలో 112 ఉక్రేనియిన్ డ్రోన్‌లను "ధ్వంసం చేసి అడ్డగించినట్లు" రక్షణ మంత్రిత్వ శాఖ టెలిగ్రామ్ పోస్ట్ ద్వారా తెలిపింది. రష్యా రాజధాని వైపు వెళుతున్న 12 డ్రోన్‌లను కాల్చివేసినట్లు మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు. దాదాపు 59 బ్రయాన్స్క్ నైరుతి ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

మరికొన్నింటిని కుర్స్క్, బెల్గోరోడ్, తులా, ఓరియోల్, కలుగ ప్రాంతాలపై కాల్పులు జరిపారని పేర్కొన్నారు. చాలా రోజులుగా ఉక్రేనియిన్ డ్రోన్ దాడులకు పాల్పడుతుందని, అయితే ఇంత తక్కువ సమయంలో పెద్దయేత్తున దాడి చేయడం ఇదేనని రష్యన్ సైన్యం ప్రకటించింది. సరిహద్దు నుండి వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న మాస్కో దాడికి గురికాలేదని, అయినా మాస్కో విమానాశ్రయాల నుండి విమానాలను మళ్లించవలసి వచ్చిందని అధికారులు వెల్లడించారు.



## క్లాసులకు డుమ్మా కొడితే వీసా రద్దు

వీసా నిబంధనలను ఉ ల్లంఘిస్తే.. బహుష్కరణ తప్పదని అమెరికా ప్రభుత్వం భారతీయ వి ద్యార్థులకూ, అంతర్జాతీయ విద్యార్థులకు మరో సారి ఘాటైన హెచ్చరిక జారీ చేసింది. విద్యార్థులు అం తా ఖచ్చితంగా వీసానిబంధనలకు కట్టుబడి ఉండాలని స్పష్టంచేసింది. కాలేజీలకు తెలియజేయకుండా చ దువు మానేసినా, తరగతులకు డు మ్మా కొట్టినా, స్టడీ కార్యక్రమాన్ని అర్థాంతరంగా మధ్యలో వదిలి వే సినా వారి వీసా రద్దు చేసే ప్రమా దం ఉందని ప్రభుత్వం స్పష్టం చే సింది. అంతే కాదు. భవిష్యత్ లో నూ ఎప్పుడూ అమెరికా వీసా పొం దే అర్హతను కూడా కోల్పోతారని హెచ్చరించారు. ఇమిగ్రేషన్ నిబంధనలను ఉల్లంఘించి, వ్యవహరించిన దాదాపు 4,700 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే రద్దు చేసినట్లు మీడియా తెలిపింది. అక్రమ వలసదారులు, అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ కొరడా ఝుళిపించిన తర్వాత వరుసగా ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయి. చాలా కేసుల విషయంలో వందలాది మంది విద్యార్థుల వీసాలను, వారికి కానీ, వారు చదువుతున్న కాలేజీలకు కానీ, ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వారికి సంబంధించిన స్టూడెంట్స్, ఎక్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నుంచి వారి పేర్లను తొలగించిన ట్లు తెలిసింది. అమెరికా హోమ్ లాండ్ సెక్యూరిటీ సంస్థ, ఇమిగ్రేషన్ కస్టమ్స్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ స్టూడెంట్స్, ఎక్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ విధానం ద్వారా అంతర్జాతీయ విద్యార్థులు, ఎక్ఛేంజ్ విజిటర్ల కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ ఉంటాయి. మరో పక్క 2023లో అమెరికా కౌన్సిలర్ల బృందం ప్రపంచంలో అన్ని దేశాలకన్నా ఎక్కువగా లక్షా 40 వేల స్టూడెంట్ వీసాలను భారతీయులకే జారీచేసింది. ఈ మేరకు వీసాలు జారీ చేయడం వరుసగా మూడో ఏడాది.

## మళ్లీ క్యాంపులకు తిరిగొస్తున్న ఉగ్రవాదులు



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తమ స్థావరాలను, లాంచ్‌ప్యాడ్‌లను ఖాళీ చేసి పారిపోయిన ఉగ్రవాదులు తిరిగి తమ స్థావరాలకు, లాంచ్‌ప్యాడ్‌లకు చేరుకొంటున్నట్లు తమకు పలు సమాచారాలు అందాయని సరిహద్దు భద్రతా దళం( బిఎస్‌ఎఫ్) మంగళవారం తెలిపింది. దీంతో జమ్మూ, కశ్మీర్‌లోని వాస్తవాధీన రేఖ( ఎల్‌ఒసి), అంతర్జాతీయ సరిహద్దు వెంబడి మళ్లీ చొరబాటు యత్నాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయంలో భద్రతా ఏజన్సీలు పూర్తి అప్రమత్తగా ఉండాలని బిఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ విలేఖరుల సమావేశంలో చెప్పారు. ప్రస్తుతానికి ఉగ్రవాదులు ఎప్పుడు చొరబాటుకు యత్నిస్తారనే దానిపై నిర్దిష్టమైన సమాచారం లేదని, అయితే ఉగ్రవాద సంస్థలు అందుకోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తమకు నిరంతరాయంగా సమాచారం అందుతోందని ఆయన చెప్పారు. ఉగ్రవాదులు తిరిగి తమ స్థావరాలకు వస్తున్నారని, శిక్షణ కూడా పొందుతున్నారని, నిఘా తక్కువగా ఉందని ఎప్పుడయితే భావిస్తారో అప్పుడు చొరబాట్లకు యత్నించవచ్చని ఆయన చెప్పారు. అది ఎల్‌ఒసి కావచ్చు లేదా అంతర్జాతీయ సరిహద్దు కావచ్చు మన భద్రతా దళాలు అన్ని ప్రాంతాల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మన సాయుధ దళాలు ఉగ్రవాదులకు చెందిన కచ్చితమైన లక్షాలపై జరిపిన దాడుల్లో దాదాపు వంద మంది ఉగ్రవాదులు హతమైన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా గత నెల 10న ఉగ్రవాదుల చేతిలో ముగ్గురు భద్రతా జవాన్లు మృతి చెందినందుకు గుర్తుగా సాంబా సెక్టార్‌లో ఒక పోస్టుకు 'సిందూర్' పేరు పెట్టాలని బిఎస్‌ఎఫ్ ప్రతిపాదించింది. అలాగే ఆ ఘటనలో మృతిచెందిన ఇద్దరు జవాన్ల పేర్లను మరో రెండు పోస్టులకు పెట్టాలని కూడా నిర్ణయించింది.

## అన్నీ తెలిసే ఐఎస్‌ఐతో దోస్తీ



న్యూఢిల్లీ: పాకిస్తాన్ కోసం గూఢచర్యానికి పాల్పడి, ప్రస్తుతం కటకటా ల్లో ఉన్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు తనను కలిసిన పాకిస్తానీ ఆపరేటర్లు నలుగురూ పాకిస్తానీ గూ ఢచా రి సంస్థ ఐఎస్ ఐఏ జెంట్లు అని తె లుసునని పోలీసు లు ధ్రువీకరించా రు. జ్యోతిమ ల్హోత్రా నుంచి మూ డు ఫోన్ల నుంచి,, కీలకమైన డేటా స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.పోలీసులు రికవరీ చే సిన డేటాలో ఆమె చాట్ రికార్డులు, కాల్ వివరాలు, వీడియో ఫుటేజ్ తో పాటు నలుగురు ఏజెంట్లతో ఆమె జరిపిన ఆర్థిక లావాదేవీల వివరాలు వెలుగులోకి వ చ్చాయి. జ్యోతి మల్హోత్రా కు నలుగురు పాకిస్తానీ నిఘా కార్యకర్తలతో ప్రత్యక్ష సంబంధం ఉందని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది.ఆమె పాకిస్తాన్ లో పర్యటించనప్పుడల్లా ప్రత్యేక మర్యాదలు జరిగేవని, పోలీసు అధికారి తెలిపారు. ఆమె నుంచి రికవరీ చేసుకున్న డిజిటల్ డేటా ను నిపుణులు పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.పాకిస్తాన్ అధికారి ఎహ సాన్ –ఉర్– రహీం అలియాస్ డానిష్ తో తనకు పరిచయం ఉందని, డానిష్ ను తాను నేరుగా కలిసి మాట్లాడానని జ్యోతి మల్హోత్రా అంగీకరించింది. అలాగే ఇతర యుూట్యూబ్ నిపుణులతో పరిచయం ఉందని తెలిపారు. ఆ మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ తో పాటు హర్యానా సిక్కు గురుద్వారా మేనేజ్ మెంట్ కమిటీ ఐటీ ఇన్ చార్జి హర్ కీరత్ సింగ్ కు చెందిన ఫోన్ లను ఫోరెన్సిక్ పరీక్షకు పంపినట్లు పోలీసు అధికారి తెలిపారు. భారతదేశ ఐక్యత, సమగ్రతకు హాని కలిగించే చర్యలకు పాల్పడినందుకు, అధికార రహస్యాల చట్టం కింద, భారతీయ న్యాయ సంహిత చట్టాలకింద జ్యోతి మల్హోత్రాపై అభియోగాలు నమోదు చేశారు. శత్రుదేశానికి కీలక సమాచారాన్ని పంచుకున్నారనే అనుమానంతో జ్యోతి మల్హోత్రాతో పాటు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ లకు చెందిన 12 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా..



మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలిమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

## ఆరోగ్యానికి ఔషధ నిధి చెన్నంగి.. తింటే చెప్పలేనన్నీ లాభాలు..



వర్షంకాలం అంటేనే సీజనల్ వ్యాధుల భయం పట్టుకుంటుంది. వానలతో పాటుగానే ఈ సీజన్‌లో దోమలు, జ్వరాలు, జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు తరచూ వెంటాడుతుంటాయి. అయితే, ఇలాంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టేందుకు మన ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన ఔషధ మూలికా మొక్కలు అనేకం ఉన్నాయి. అందులో చెన్నంగి ఒకటి. దీనినే కసివింద అని అంటారు. ఈ మొక్కలోని ప్రతి భాగంగా ఆరోగ్యానికి ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. చెన్నంగి.. దీన్నే కసివింద అని కూడా అంటారు..చెన్నంగి ఆకులతో పచ్చడి చేసుకుని తింటే..నోటికి రుచిస్తుంది. జ్వరంతో నోటి రుచి కోల్పోయిన వారికి ఈ చట్నీ తిరిగి రుచి తెలిసేలా చేస్తుంది. ఎన్నో ఔషధ గుణాలను కలిగిన చెన్నంగిలో చిన్న కసివింద, పెద్ద కసివింద అని రెండు రకాల చెట్లు ఉంటాయి. దీనిని చిన్న చెన్నంగి, పెద్ద చెన్నంగి అని కూడా పిలుస్తారు. చిన్న చెన్నంగిని ఉపయోగించి కడుపులో ఉండే వ్యర్థాలను బయటకు పంపించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కసివింద చెట్టు రసం చేదుగా ఉండి వేడిని కలిగిస్తుంది. దీనిలోని గుణాలు వాతాన్ని, విషాన్ని హరించే శక్తి ఈ కసివింద చెట్టుకు ఉంది. గాయాలను, వ్రణాలను, చర్మ రోగాలను నయం చేయడంలో ఈ మొక్క ఎంతగానో ఉపయోగపడుతుంది. కసివింద చెట్టు ఆకులను వెన్నతో నూరి చచ్చుబడిన పక్షవాత భాగాలపైన ప్రతిరోజూ మర్దనా చేయడం వల్ల అవి పూర్వ స్థితికి చేరుకుంటాయి. కసివింద ఆకులను, వేరు బెరడును ఎండబెట్టి పొడిలా చేసుకుని తేనెను కలిపి లేపనంగా రాసుకోవడం వల్ల అనేక రకాల చర్మ వ్యాధులు, గాయాలు, వ్రణాలు తగ్గుతాయి. ఈ మొక్క పువ్వులను దంచి వస్త్రంలో వేసి రసాన్ని తీయాలి. ఈ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల పరిమాణంలో కంటిలో వేసుకుంటూ ఉంటే ఏడు రోజులల్లో రేచీకటి తగ్గుతుంది. కసివింద గింజలను దోరగా వేయించి పొడి చేసుకుని తగినన్ని పాలు, కండచక్కెర కలిపి కాఫీ లా తాగుతూ మూత్ర సంబంధిత రోగాలు తగ్గుతాయి. రక్తం కూడా శుద్ధి అవుతుంది. శరీరానికి ఏదైనా గాయం అయినప్పుడు ఆగకుండా రక్తం కారుతూ ఉంటే, ఈ చెట్టు ఆకులను దంచి కట్టుగా కట్టడం వల్ల గాయాల నుండి రక్తం కారడం తగ్గుతుంది. ఇలా కసివింద చెట్టుతో మనం బోలెడు ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ మొక్క ఎక్కడ కనిపించినా వదలకుండా ఇంటికి తెచ్చుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## పాస్తా వేడిగా కాదు..

### ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..!





పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

## పైల్స్ సమస్యతో ఇబ్బందిపడుతున్నారా..?



ప్రస్తుత రోజుల్లో చాలా మంది పైల్స్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఇది పెద్దవాళ్లలో గానీ, చిన్నపిల్లల్లో గానీ రావచ్చు. చాలా మంది పైల్స్ వల్ల మల విసర్జన చేసేటప్పుడు ఇబ్బంది పడతారు. కొందరు ఈ సమస్య తీవ్రమైనప్పుడు ఆపరేషన్ కూడా చేయించుకోవాల్సి వస్తుంది. కానీ కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే ఆపరేషన్ లేకుండానే ఈ సమస్య నుంచి సులభంగా బయటపడవచ్చు. మనం ఎక్కువసేపు కూర్చుంటే కడుపు సరిగ్గా పని చేయదు. దాని వల్ల మలద్వారం దగ్గర రక్తం తిరగడం తగ్గి పైల్స్, చర్మ సమస్యలు మొదలవుతయ్. ఇంకా కారం ఎక్కువగా తినడం వల్ల కూడా పైల్స్ వచ్చే అవకాశం ఎక్కువ. అలాంటి తిండి వల్ల కడుపులో వేడి పెరిగి ఈ సమస్య ఇంకా ఎక్కువైతుంది. పైల్స్ సమస్యకు ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో వచ్చి పాలలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. పాలు ఎక్కువగా కాకుండా తగిన మోతాదులో మాత్రమే నిమ్మరసంతో కలిపి తాగాలి. ఈ పద్ధతి పైల్స్ వల్ల కలిగే మంట, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. బొప్పాయి పండును ఎక్కువగా తినడం పైల్స్ సమస్యకు మంచిది. బొప్పాయిలో పైపిన్, యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి పైల్స్, మూలవ్యాధి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతాయి. ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కూరగాయలు, గింజలు, పండ్లు ఎక్కువగా తినడం వల్ల కడుపు మంచిగా పని చేస్తుంది. పీచు వల్ల మల విసర్జన సాఫీగా జరుగుతుంది. మీరు స్వీట్ కార్న్ ను చాట్ గా లేదా ఇతర రూపాల్లో తినవచ్చు. ఇది కడుపుకు మంచిది. రుచికరంగా కూడా ఉంటుంది. ఇది పైల్స్ కి మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. పైల్స్ ఉన్నవారు చక్కెరను ఎక్కువగా తీసుకోకూడదు. అలాగే ఎక్కువ నూనె, మసాలాలు కూడా వాడటం తగ్గించాలి. ఈ అలవాట్లను రెండు నుంచి మూడు నెలల పాటు పాటిస్తే సమస్య తగ్గుముఖం పట్టడం స్పష్టంగా కనిపిస్తుంది. ఇలాంటి చిన్న ఇంటి చిట్కాలు, సరైన ఆహారం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆపరేషన్ లేకుండానే సులభంగా పైల్స్ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు.

## ఇది నీరు కాదు అమృతం..



జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. సాధారణంగా జీలకర్ర మసాలా కోసం ఉపయోగిస్తుంటాం. కానీ దీనిని మసాలా దినుసుగా మాత్రమే కాకుండా పలు ఆరోగ్య సమస్యలకు ఇంటి నివారణగా చిట్కాగా కూడా ఉపయోగిస్తారు. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీలకర్ర నీటికి అద్భుతమైన ఔషధ శక్తి ఉంది. దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. సాధారణంగా జీలకర్ర మసాలా కోసం ఉపయోగిస్తుంటాం. కానీ దీనిని మసాలా దినుసుగా మాత్రమే కాకుండా పలు ఆరోగ్య సమస్యలకు ఇంటి నివారణగా చిట్కాగా కూడా ఉపయోగిస్తారు. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్-ఎ, విటమిన్-సి, రాగి, మాంగనీస్, యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు ఉన్నందున ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగితే, అది శరీరాన్ని అనేక సమస్యల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. ఊబకాయం సమస్య నుంచి బయటపడటానికి ఇంటి నివారణల ఇట్కాగా జీలకర్ర నీరు ఉపయోగపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగాలి. ఇందులోని జీలకర్ర లక్షణాలు కేలరీలను వేగంగా బర్న్ చేయడంలో సహాయపడతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారు ప్రధానంగా జీలకర్ర నీటిని తీసుకోవాలి. ఎందుకంటే ఇది కడుపులో గ్యాస్, తిమ్మిర్లు, మలబద్ధకం సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరం నుండి హానికరమైన అంశాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జీలకర్ర నీటిలో మొటిమల సమస్యలను తగ్గించడంలో సహాయపడే యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు ఉన్నాయి. జీలకర్రలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది.

## తొక్కే కదా అని తీసిపారేయకండి..

దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అనవసరంగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కివి తొక్క శరీరంలో ఇన్సులిన్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, వాపు కూడా తగ్గుతుంది. కివీ పండు తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా పనిచేస్తుంది. కివీ ఫ్రూట్స్.. వీటినే చైనీస్ గూస్బెర్రీస్ అని కూడా అంటారు..ఈ పండు పోషకాల గని.. కివీలో విటమిన్లు A, E, C, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్, ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 సమృద్ధిగా నిండివున్నాయి. ఇది శరీరంలో కణజాల పెరుగుదల, మరమ్మత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కివీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఈ అద్భుతమైన పండు ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, కేవలం పండు మాత్రమే కాదు..కివీ తొక్కలు కూడా బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కివి తొక్కలో పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కొవ్వును కరిగించడానికి పనిచేస్తుంది. దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అనవసరంగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కివి తొక్క శరీరంలో ఇన్సులిన్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, వాపు కూడా తగ్గుతుంది. కివీ పండు తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ



చేయడానికి కూడా పనిచేస్తుంది.

అయితే, కివి తొక్కను ఉపయోగించే ముందు పండును శుభ్రంగా కడగాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత దాన్ని జ్యూస్‌లా చేసుకుని తీసుకోవచ్చునని అంటున్నారు. లేదంటే తొక్కను ఎండబెట్టి మెత్తగా చేసుకుని కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు నిపుణులు.


# సినిమా



## నా తొలి ముద్దు జీవితాంతం గుర్తు పెట్టుకుంటా

అక్కినేని మూడో తరం వారసుడు నాగ చైతన్య ఎంత రిజర్వ్ డ్ గా ఉంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన పెద్దగా వివాదాలలో తలదూర్చడు. సమంతని ప్రేమించి పెళ్లి చేసుకొని ఆ తర్వాత కొన్ని కారణాల వలన విడిపోయి హాట్ టాపిక్ అయ్యాడు. అయితే గత ఏడాది చైతూ..టాలీవుడ్ హీరోయిన్ శోభితని వివాహం చేసుకున్నాడు. వీరి వివాహాన్ని అక్కినేని ఫ్యామిలీ అట్టహాసంగా నిర్వహించింది. ప్రస్తుతం శోభిత, చైతూ తమ సినిమాలతో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే నాగ చైతన్య తన తొలి ముద్దు ఎవరికీ ఇచ్చాడో ఓ షో ద్వారా తెలియజేస్తూ అందరికి షాక్ ఇచ్చారు. ఇటీవల రానా షోకు వెళ్లిన నాగ చైతన్య తన తొలి ముద్దు ఎవరికి ఇచ్చిన విషయాన్ని రివీల్ చేశాడు. తన తొలి ముద్దు అనుభవం గురించి సిగ్గుపడుతూ.. స్టన్నింగ్ సమాధానం చెప్పాడు. మొదటి ముద్దు ఎప్పుడు.? ఎవరికి పెట్టావో గుర్తుందా..? అని రానా అడిగిన ప్రశ్నకు నాగ చైతన్య సమాధానం ఇస్తూ.. తొమ్మిదో తరగతిలోనే ఓ అమ్మాయికి మొదటి ముద్దు ఇచ్చిన విషయాన్ని నాగ చైతన్య రివీల్ చేశాడు. ఆ ముద్దు తన జీవితమంతా పని చేసిందని చెబుతూ కాస్త ఎమోషనల్ అయ్యాడు. ఇక గతంలో ఓ అభిమాని తన దగ్గరకు వచ్చి సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పడం కూడా తనకు మర్చిపోలేని జ్ఞాపకం అని చెప్పుకొచ్చాడు నాగ చైతన్య. నాగ చైతన్య చేసిన ఈ కామెంట్సే ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక శోభితని వివాహం చేసుకున్నప్పటి నుండి చైతూ తన లైఫ్‌ని సరదాగా గడుపుతున్నాడు. ఎప్పుడు బయట కనిపించినా.. వాళ్ల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. ఇటీవల ఈ జంట మీడియా కంట పడింది. హైదరాబాద్ విమానాశ్రయంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో మళ్లీ చర్చలు మొదలయ్యాయి. శోభిత పుట్టినరోజు దగ్గరపడుతున్న నేపథ్యంలో, ఈ సారి వీళ్లిద్దరు కలిసి హాలిడే ట్రిప్‌కి వెళ్తున్నారనే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఏది ఏమైన చైతూ ఇప్పుడు చాలా జోష్‌లో కనిపిస్తున్నాడనే చర్చ మొదలైంది.

## 8 సినిమాలు చేస్తే 7అట్టర్ ఫ్లాప్ అయ్యాయి



సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా. అందంలో ఈ అమ్మడు అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా చేసింది, సెకండ్ హీరోయిన్ గాను చేసింది అయినా కూడా ఆమెకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. ఇంతకూ ఆమె ఎవరో కాదు టాలీవుడ్ బాపు బొమ్మ ప్రణీత సుభాష్. తన క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రణీత సుభాష్ కు మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. హీరోయిన్ గా అనుకున్నంత గుర్తింపు సొంతం చేసుకోలేదు. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా సినిమాలు చేసింది. అయినా కూడా అంతగా సక్సెస్ సాధించలేదు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన అత్తారింటికి దారేది సినిమాతో భారీ హిట్ అందుకుంది. కానీ అంతగా అవకాశాలు రాలేదు. తెలుగులో ఏం పిల్లో ఏం పిల్లడో, బావ, అత్తారింటికి దారేది, పాండవులు పాండవులు తుమ్మెద, రభస, డైనమైట్, హలో గురు ప్రేమకోసమే, బ్రహ్మోత్సవం సినిమాల్లో నటించింది. ఇక కెరీర్ పీక్ లో ఉండగానే.. పెళ్లి చేసుకొని సినిమాలకు దూరం అయ్యింది. ఇద్దరు పిల్లలు పుట్టినా కూడా అందంతో కుర్రాళ్లను కవ్విస్తుంది.

## మంచు విష్ణు కన్నప్ప.. శ్రీకాళహస్తి సాంగ్ ప్రోమో వచ్చేసింది!




టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కించిన చిత్రం కన్నప్ప. ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చేనెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. రిలీజ్‌కు ఇంకా నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఈ సినిమా ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ శ్రీకాళ హస్తి అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈనెల 28న ఈ పాటను రిలీజ్ చేస్తామని వెల్లడించారు. తాజాగా ఈ సాంగ్‌కు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ భక్తి గీతాన్ని విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా పాడారు. ఈ పాటకు స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందించారు. ఆధ్యాత్మికంగా ఈ పాట ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, అర్పిత్ రంకా, ప్రీతి ముఖుందన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## రూ. 20 కోట్లు డిమాండ్ చేసిన దీపికా..

### త్రిప్తికి ఎంత ఇస్తున్నారంటే?



త్రిప్తి డిమ్రీ 'యానిమల్'సినిమాకు ముందు ఈ బ్యూటీ ఎవరనేది పెద్దగా తెలియదు. కానీ ఆ ఒక్క సినిమాతో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందు కొన్ని సినిమాల్లో నటించినా..అవేవి త్రిప్తికి గుర్తింపుని తెచ్చిపెట్టలేదు. కానీ సందీప్ రెడ్డి తెరకెక్కించిన యానిమల్‌లో అందాల ఆరబోసి ఓవర్‌నైట్ స్టార్‌గా మారింది. ఆ తర్వాత త్రిప్తికి వరుస చాన్స్‌లు వచ్చాయి. అయితే చాలా కాలం తర్వాత మళ్లీ త్రిప్తి పేరు నెట్టింట్లో వైరల్ అవుతుంది. దానికి కారణం మళ్లీ సందీప్ రెడ్డినే. ప్రభాస్‌తో ఆయన తెరకెక్కించబోతున్న 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తిని హీరోయిన్‌గా తీసుకున్నాడు. ఈ విషయాన్ని తాజాగా అధికారికంగా ప్రకటించడంతో త్రిప్తి పేరు ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది. ప్రభాస్‌తో సందీప్ తెరకెక్కించే 'స్పిరిట్'లో దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటించాల్సింది. ఈ మేరకు సందీప్ కూడా ఆమెకు కథ చెప్పి ఒప్పించినట్లు వార్తలు కూడా వచ్చాయి. అయితే తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ ఆమెను పక్కకు పెట్టి త్రిప్తికి చాన్స్ ఇచ్చాడు. దీపికా పదుకొణె పెట్టిన కండీషన్స్ నచ్చకపోవడంతోనే సందీప్ ఆమెను తప్పించాడని వార్తలు వస్తున్నాయి. కానీ ఈ చిత్రంలో ఎక్స్‌ఫోజింగ్ ఎక్కువగా ఉందని, అది నచ్చకనే దీపికానే తప్పుకున్నట్లు బాలీవుడ్ మీడియా ప్రచారం చేస్తుంది. అంతేకాదు 'స్పిరిట్' కథను లీక్ చేస్తూ.. సందీప్‌ని కించపరిచేలా బాలీవుడ్ మీడియా వార్తలు ప్రసారం చేస్తోంది. స్పిరిట్ చిత్రంలో ప్రభాస్‌కి జోడీగా దీపికా అయితేనే బాగుంటుందని భావించాడు సందీప్. తొలుత ఆమెకే ఈ కథను వినిపించాడట. ఆమె కూడా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇక రెమ్యునరేషన్ విషయంలో మాత్రం 'తగ్గేదే లే' అన్నట్లుగా వ్యవహరించారట. రూ. 20 కోట్ల పారితోషికం ఇస్తేనే నటిస్తానని చెప్పిందట. అంతేకాదు టైమింగ్స్ విషయంలోనూ కండీషన్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇంట్లో చిన్న పాప ఉండడం కారణంగా ఎక్కువ గంటలు పని చేయలేనని చెప్పిందట.

# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు చంద్రబాబు అన్యాయాలు చేస్తున్నారు. దీనికి వడ్డీ సహా చెల్లిస్తాం. అప్పుడే మరోసారి ఇలాంటి తప్పులు చేయడానికి భయపడతారు” అని జగన్ అన్నారు.
చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు. 143 హామీలను పూర్తిగా పక్కనపెట్టారు. చిన్నహామీ అయిన ఉచిత బస్సుకోసం కూడా ప్రజలు ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సిలెండర్లు కూడా సరిగ్గా ఇవ్వలేకపోయారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువులు అటకెక్కాయి. సీబీఎస్ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపోయాయి. మా హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వంలో అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. చదివించలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులు కనిపిస్తున్నాయి.
ఆరోగ్య శ్రీనికూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. పేషెంట్లకు ఆరోగ్య శ్రీ అందని పరిస్థితి నెలకొంది. పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఏడాది కాలంగా రైతు భరోసా లేదు. ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదు. ధాన్యానికి కనీస మద్దతు ధరే కాదు, జీఎల్టీ రూపంలో ప్రతి ఎకరాకు రూ.10వేలు అదనంగా రైతుకు వచ్చేది. మిరప, పత్తి, చీనీ, టమోటో.. పొగాకు.. ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు ధరలు రాడంలేదు. రైతు బతుకు దళారీ పాలయ్యింది:ఏడాది కాలంలో ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వలేకపోయారు. ఉన్న ఉద్యోగాలూ పీకేస్తున్నారు. 2.6 లక్షల మంది వాలంటీర్లు, 15వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్లు, రేషన్ వాహనాల మీద ఆధారపడ్డ 20వేల మంది ఇలా మొత్తంగా 3లక్షల ఉద్యోగాలను తీసేశారు. మన పాలనలో ఉద్యోగస్తుల్లో చంద్రబాబు విషం నింపారు. ఇప్పుడు ఒక్కరికీ ఐఆర్ ఇచ్చిన పాపాన పోలేదు, పీఆర్సీ లేదు. మూడు డీఏలు పెండింగ్, బకాయిలు పెండింగ్. చంద్రబాబును ఎందుకు తెచ్చుకున్నామని ఉద్యోగులు తలపట్టుకుంటున్నారు. ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, రాజధాని పనులు.. లిక్కర్ ఇలా దేన్నీ వదలకుండా దోచేస్తున్నారు.
వైఎస్సార్‌సీపీ హయాంలో మనం రూ.2.73లక్షల కోట్లు డీబీటీ చేశాం. జగన్ చేశాడు, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు. మరణం తర్వాత ప్రతి ఇంట్లో నేను బతికే ఉండాలని ఆశపడ్డాను. అందుకే నేను ఇచ్చిన మాట నిలబెట్టుకోగలిగాను. కానీ చంద్రబాబు బటన్ నొక్కడంలేదు, దోచేసుకోవడం, దోచేసినది పంచేసుకోవడం చేస్తున్నాడు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయాలు కూడా తగ్గిపోయాయి. దేశం మొత్తం 11 శాతం పెరిగితే.. మనకు 3శాతం పెరిగాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు టీడీపీకి చెందిన గజ దొంగల ముఠా జేబుల్లోకి పోతోంది” అని జగన్ అన్నారు.
రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్టులు ఇద్దాం: వైఎస్ జగన్
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భేటీలో.. వైఎస్సార్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.
రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరులో హత్యలు జరిగాయి. హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు. టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు మన పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లిమీద కేసులు పెట్టారు.
ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రిని కాకాణిని అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారు. ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోంది అని అన్నారాయన.
రిటర్న్ గిఫ్ట్ తప్పదు
ఈ సారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం. కార్యకర్తలకు జరిగిన ప్రతి కష్టం, ప్రతి అన్యాయాన్ని గమనిస్తున్నాం. అన్యాయం ఎవరు చేసినా.. మీకు ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండి. మనం వచ్చిన తర్వాత కచ్చితంగా వడ్డీ సమా రిటర్న్ గిఫ్టులు ఇస్తాం. చేసినవాళ్లే కాదు, వీళ్లతో కుట్రలు పన్నుతూ చేయించనవారినికూడా సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్డ్ అయినా సరే చట్టం ముందు నిలబెడతాం. అన్యాయాలు చేయడానిక వీరికి యూనిఫాం ఇవ్వలేదు. న్యాయంగా, ధర్మంగా విధులు చేయడానికి వీరికి యూనిఫాం ఇచ్చింది” అని జగన్ అన్నారు.
చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్
ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదని, కానీ కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి(%ూ జీుస్ఘుఅ వీశీష్ఘుఅ =వఎఎ%) అన్నారు. బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన ఆయన.. కీలక వ్యాఖ్యలు చేశారు. “రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మీ అందరికీ తెలిసిందే. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మన హయాంలో.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టుగా చేశాం. 99శాతం హామీలను అమలు చేశాం. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం.కానీ, చంద్రబాబుది(%జష్ఘుఅంతీుఝుఎబ%) దౌర్భాగ్యపు పాలన. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నుంచే చంద్రబాబు అరాచకాలను ప్రోత్సహించాడు. ఇలాంటి పరిస్థితుల్లో మన పార్టీల్లో చిన్న చిన్న పదవుల్లో ఉన్నవారు చంద్రబాబు కుట్రలకు తలొగ్గక విలువలు చాటారు. అందుకు మీ అందరికీ హ్యాట్సాఫ్ చెప్తున్నా.ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదు. చంద్రబాబు పాలనకు, మన పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు మంచి చేశామన్న తృప్తి మనకు ఉంది. వైఎస్సార్‌సీపీ(%ూ=జూ%)కి చెందిన ఏ కార్యకర్త అయినా, ఏ నాయకుడు అయినా రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి పలానా వైఎస్సార్‌సీపీ వాళ్లం అని చెప్పే ధైర్యం ఉంది. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా?. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారు” అని జగన్ అన్నారు.

# మహానాడులో అంతా చినబాబుదే

**కడప :** కడప మహానాడులో నారా లోకేశ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మహానాడు వేదికగా ఆరు శాసనాలను ప్రకటించారు. నారా లోకేశ్ ప్రసంగం కూడా కార్యకర్తలే తనకు అధినేతలు ఆయన చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకే పెద్దపీట వేస్తుందని కూడా మహానాడు వేదికగా లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు నేతలపైన ఆధారపడవద్దని జనంలోకి వెళ్లాలని, అప్పుడే వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ మీ వెంట వస్తుందని నారా లోకేశ్ అసలు సీక్రెట్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి తమ పార్టీ ఎప్పుడూ పాటుపడుతూనే ఉంటుందని, అందుకే దేశంలో ఏ పార్టీకి లేనంతగా కోటి సభ్యత్వాలు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని లోకేశ్ అన్నారు.. ఇక నారా లోకేశ్ ఈ మహానాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఉన్నత స్థాయిలో ఉన్న నేతల నుంచి దిగువ స్థాయి నేతల వరకూ నారా లోకేశ్ దృష్టిలో పడటానికి ప్రయత్నించేందుకు ఎక్కువ పాటుపడుతున్నట్లు కనిపించింది. నారా లోకేశ్ ప్రసంగానికి మంచి రెస్పాన్స్ రావడం బట్టి లోకేశ్ నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని చప్పట్లతో చెప్పకనే నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు చెప్పేశారు. ప్రధానంగా తనకు పుంగనూరులో అంజిరెడ్డి తాత, మంజుల అక్క, పల్నాడులో తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అంటూ చెప్పుకొచ్చిన లోకేశ్ వారిని ఆదర్శంగా తీసుకుని తాను ముందుకు వెళతానని కూడా చెప్పుకొచ్చి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు... నారా లోకేశ్ కు ఈ మహానాడు ఎంతో ప్రత్యేకం. ఇప్పటి వరకూ ఎన్ని మహానాడులు జరిగినప్పటికీ గత మహానాడులో పార్టీ అధికారంలో లేదు. అయినా లోకేశ్ అప్పుడు తన ప్రసంగంతో కొంత కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా, కడప జిల్లాలో జరిగే మహానాడు మాత్రం తనలోని నాయకుడిని కార్యకర్తలకు చూపించిన తర్వాత మాత్రమే ఆయన లీడర్ గా ఎదిగానని చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన మంగళగిరి నుంచి మాత్రమే పోటీ చేసి తిరిగి గెలవడంతో పాటు యువగళం పాదయాత్రతో కార్యకర్తలను, నేతలను ఏకం చేయడంలో లోకేశ్ సక్సెస్ అయిన తీరు కూడా పార్టీలో ఆయన ఎదుగుదలకు కారణమయిందని చెప్పాలి. అందుకే లోకేశ్ వెనక ఎవరు ఉన్నారన్నది పక్కన పెడితే ఆయన ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు, అందుబాటులో ఉండే సమయం వంటివి అదనపు బలాలుగా మారాయని చెప్పకతప్పదు.
పదవులు తెచ్చే వేదిక
ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ స్థాపించి దాదాపు నాలుగు వసంతాలు కావడంతో అక్కడ పుట్టి.. పెరిగిన రాజకీయ నేతలు తర్వాత మంచి స్థానంలోకి వెళ్లారు. కొందరు ముఖ్యమంత్రులు కాగా, మరికొందరు కీలకమైన మంత్రి పదవులను దక్కించుకున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి వచ్చి బయటకు వెళ్లిన వారు ఇతర పార్టీల్లో చేరి మంత్రులుగా చేరిన వారు అధికంగా కనిపించే వారు. కానీ ఇప్పుడు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లే మంత్రులు, ముఖ్యమంత్రులుగా అధికంగా ఉండటం కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వాళ్లు వివిధ కారణాలతో పార్టీ మారి ముఖ్యమంత్రులగానో, మంత్రులుగానో మారిపోయారు. తాజాగా మహానాడు కడపలో జరుగుతున్న సమయంలో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడు ప్రారంభమయింది. నాడు మహానాడులో పాల్గొని తర్వాత రాజకీయాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు, అమాత్యపదవులు అందుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది పొలిటీషియన్స్ తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్ది తర్వాత ఎదిగి బుగ్గకార్లు ఎక్కిన వారు అనేక మంది ఉన్నారు. మహానాడులో ఇది చర్చనీయాంశంగా మారింది. అతెందుకు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణకు ముఖ్యమంత్రులు అయిన ఇద్దరూ టీడీపీకి చెందిన వారే. కేసీఆర్, రేవంత్ రెడ్డి అక్కడి నుంచి వచ్చిన వారే. నాడు జరిగిన మహానాడులో వారు చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే నేటి తరం రాజకీయ నేతలకు మహానాడుతో విడదీయరాని బంధం ఉంది. నాడు మహానాడు వేదికపై ఉన్న రోజా, అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, విడదల రజిని వంటి వారు వైసీపీ హయాంలో మంత్రులయ్యారు. ఇక కేసీఆర్ పదేళ్లు పాటు అధికారంలో ఉన్నప్పుడు కేబినెట్ లో ఉన్న వారిలో ఎక్కువ మంది టీడీపీ నుంచి వచ్చిన వారే. గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క వంటి వారు కూడా టీడీపీ నుంచి ఓనమాలు నేర్చుకుని వచ్చిన వారే. అందుకే టీడీపీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎదిగేందుకు వేదికగా మారిందని చెప్పాలి.

# కడప గడపలో పట్టు కోసం ప్లాన్

**కడప :** పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు రంగం సిద్ధమైంది. కడప జిల్లాలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మహానాడు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కడప నగరం ఎటుచూసినా పసుపే కనిపిస్తోంది. 250 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మహానాడు నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే ఈసారి కడపలో మహానాడు నిర్వహణకు ఒక ప్రత్యేకత ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి కడపలో మహానాడును నిర్వహించడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అయితే ఈ ఆలోచన చేసింది మాత్రం ఒకే ఒకరు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీద ఉన్న తెలుగుదేశం పార్టీకి చిరస్మరణీయమైన గుర్తుగా ప్రత్యర్థి అడ్డాలో మహానాడును నిర్వహిద్దామని యువనేత నారా లోకేష్ ప్రతిపాదన చేశారు. రాయలసీమ.. అందునా వైఎస్ కుటుంబ అడ్డా కావడంతో ఎన్నెన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ నారా లోకేష్ ప్రతిపాదనకు జై కొట్టింది టీడీపీ హై కమాండ్. లోకేష్ ప్రతిపాదనకు పార్టీ శ్రేణుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. దాని ఫలితమే పసుపుమయమైన కడన నగరం. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.నారా లోకేష్ ఒక నాయకుడే అని ఎద్దేవా చేసిన వారు ఉన్నారు. ఆయనకు అంత సీన్ లేదులే అని ఎగతాళి చేశారు. రాజకీయంగా పనికి రారంటూ ముద్ర వేశారు. వ్యక్తిత్వ హనానికి పాల్పడ్డారు .బాడీ షేమింగ్ పై మాట్లాడిన వారు ఉన్నారు. నారా లోకేష్ ను టార్గెట్ చేసుకోవడానికి వందలాది సోషల్ మీడియా సైన్యం.. అంతకు మించి నేతల గణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండేది. కానీ అన్నింటినీ అధిగమించారు. సవాళ్లను ఎదుర్కొన్నారు. తనను తాను నిరూపించుకున్నారు. సుదీర్ఘ కాలం పాదయాత్ర చేశారు. రాళ్లను పూలుగా మార్చుకొని నిలబడ్డారు. పోయిన చోటే వెతుక్కొని పోరాటం చేసి అనుకున్నది సాధించారు. అయితే 2014 నుంచి 2019 మధ్య లోకేష్ అలుపెరగకుండా శ్రమించారు. అన్నింటికీ మించి తెలుగుదేశం పార్టీని ఏకతాటిపైకి తేగలిగారు. పార్టీని కష్టకాలంలో తన పాదయాత్రతో నిలబెట్టారు. తండ్రి చంద్రబాబు అరెస్టుతో పార్టీని నిర్వీర్యం చేయాలన్న ప్రత్యర్థి అంచనాలను తారుమారు చేశారు. ఏకంగా ప్రత్యర్థి ఇలాకాలో టీడీపీ కూటమి విజయాన్ని శాసించారు. దానిని దశాబ్దాల కాలం సుస్థిరం చేసుకునేందుకే కడపలో మహానాడు నిర్వహించాలని ప్రతిపాదన చేశారు లోకేష్. దానికి పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో రెట్టింపు ఉత్సాహంతో ఇప్పుడు కడపలో మహానాడు మూడు రోజుల పాటు జరగనుంది.రాయలసీమ అంటే వైఎస్సార్ కాంగ్రెస్.. వైఎస్సార్ కాంగ్రెస్ అంటే రాయలసీమ అన్నట్టు పరిస్థితి ఉండేది. అంతలా ఉండేది ప్రాంతీయ అభిమానం. 2014 ఎన్నికల్లో రాయలసీమలో వైఎస్సార్ కాంగ్రెస్ దే పైచేయి. టీడీపీ కంటే వైసీపీ ఎక్కువ స్థానాలు సాధించింది. 2019లో అయితే వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలక్రిష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాయలసీమపై ఫోకస్ పెంచారు లోకేష్. తన సుదీర్ఘ పాదయాత్రను కుప్పం నుంచి ప్రారంభించారు. దారిపొడవునా వైసీపీ ప్రభుత్వంతో పాటు శ్రేణుల నుంచి అభ్యంతరాలు, ప్రతిఘటనలు ఎదురైనా బలంగా నిలబడ్డారు. వివాద రహితంగా, గాంధేయవాదంతో తాను పాదయాత్రను పూర్తిచేశారు. ప్రజలతో మమేకమయ్యారు. పాదయాత్రకు ఎదురైన అడ్డంకులను ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే రాయలసీమ స్వరూపమే మారిపోతుందని హామీ ఇచ్చారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో రాయలసీమకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు.

## నా బలం, బలగం తెదేపా

-మొదటిపేజీ తరువాయి

చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

**బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం..**

బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు.

**చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు..**

175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి.. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం
రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తాం
జాతీయ రహదారులకు రూ.1.2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం
రాష్ట్రంలో 24వేల కిలోమీటర్ల మేర గ్రామాల్లో రోడ్లు వేశాం
రాబోయే రోజుల్లో ఉండేది ఒకే ఇజం.. అదే టూరిజం. పర్యాటకం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు
గండికోటలో ఏడాదిలో కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తాం
తల్లికి వందనం ఇచ్చి ఆడబిడ్డల రుణం తీర్చుకుంటా
ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
వంట గ్యాస్ డబ్బులు నాలుగు నెలలకోసారి ఖాతాల్లో జమ
రూ.9వేల కోట్లతో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం. 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం
కడప స్టీల్ ప్లాంట్ ద్వారా 3వేల మందికి ఉపాధి అవకాశాలు

## అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. ఇద్దరు ఈడీ అధికారులు ఏడు గంటల పాటు రాజ్ కెసిరెడ్డి ద్వారా మద్యం కుంభకోణం నగదు లావాదేవీలు రాబట్టారు. సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో నెట్ వర్క్ ద్వారా కమీషన్ రూపంలో వసూలు చేసిన నగదు ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏ రంగాల్లో ఎంతెంత ఇన్వెస్ట్ చేశారు? ఎన్ని బ్యాంక్ ఖాతాలు వినియోగించారు? ఏ విధంగా నగదును అక్రమ రవాణా చేశారు? మద్యం కుంభకోణంలో వచ్చిన నగదుతో ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశారు? అంతిమ లబ్ధిదారునికి నగదును ఎలా చేరవేశారు? అనే విషయాలకు సంబంధించి ప్రశ్నలను సంధించి రాజ్ కెసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు చేసింది.

## తూర్పుగోదావరి జనసేనకు ఇచ్చేశారా...

**రాజమండ్రి :** తూర్పుగోదావరి జిల్లా కాపు సామాజికవర్గం నేతలు టీడీపీలో ఉంటే వారికి భవిష్యత్ లోనూ పదవులు కష్టమేనా? అంటే అవుననే అనిపిస్తుంది. ఎందుకంటే తూర్పు గోదావరి జిల్లాలో కాపు సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలకు ఈసారి కేబినెట్ లో స్థానం దక్కలేదు. కాపులు అంటే జనసేన అని ముద్రపడిపోయింది. దీంతో గత కొన్ని దశాబ్దాలుగా టీడీపీ కోసం పనిచేస్తున్న కాపు నేతలు ఈసారి పదవులు లేకుండా పోవడానికి జనసేన కారణమని చెప్పక తప్పదు. ఎందుకంటే మంత్రివర్గం కూర్పులో కాపు సామాజికవర్గానికి చెందిన ముగ్గురికి పదవులు లభించాయి. అందులో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నిమ్మల రామానాయుడు, నెల్లూరుకు చెందిన నారాయణ, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడులకు మాత్రమే దక్కాయి. వాసంశెట్టి సుభాష్ కు లభించినా శెట్టి బలిజ కావడంతో కాపులు పరిగణనలోకి తీసుకోరు తూర్పు గోదావరి జిల్లా టీడీపీలో సీనియర్ నేతలు లేరంటే లేరని కాదు. చాలా మంది ఉన్నారు. నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వేగేళ్ల జోగేశ్వరరావు వంటి వారు ఉన్నప్పటికీ వారికి మంత్రి పదవులు దక్కలేదు. జనసేనకు చెందిన పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్ వంటి వారికి పదవులు లభించడంతో ఇక టీడీపీలో కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు ఇవ్వలేకపోయారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ తూర్పు గోదావరి జిల్లాలో జనసేనలో ఉన్న కాపు నేతలకే ప్రాధాన్యత దక్కుతుండటంతో కొంత టీడీపీ నేతల్లో అసహనం వ్యక్తమవుతుంది. టీడీపీలో కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం తమకు పదవులు రావని నేతలు డిసైడ్ అయ్యారు. ఒకరకంగా చెప్పాలంటే తూర్పు గోదావరి జిల్లాను జనసేనకు రాసిచ్చినట్లే కనపడుతుందని ఒక టీడీపీ సీనియర్ నేత వ్యాఖ్యానించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది. పవన్ కల్యాణ్ సూచించిన వారికే తూర్పు గోదావరి జిల్లాలో నామినేటెడ్ పదవుల నుంచి అన్ని రకాల పదవులు లభిస్తుండటంతో ఇక అటు వైపు చూడటం కూడా వృధా అని నేతలు భావించే పరిస్థితికి వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తూర్పు గోదావరి జిల్లాలో ప్రభావితం చేయగలనేత పవన్ కల్యాణ్ అని భావించి జనసేనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లాలోని టీడీపీ నేతలు సైకిల్ ఎక్కి రాజకీయంగా ప్రయాణించడం కంటే గాజు గ్లాసు పట్టుకోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చారు. ఒకప్పుడు కంచుకోటగా... తూర్పు గోదావరి జిల్లా అంటే ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. బలమైన ఓటు బ్యాంకు కూడా ఉంది. కేవలం కాపు సామాజికవర్గమే కాకుండా ఆ జిల్లాలో ఉన్న బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గం నుంచి కూడా ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీకి అండగా నిలిచింది. అలాంటి చోట గత ఏడాది కాలం నుంచి టీడీపీ నేతల్లోనూ క్యాడర్ లోనూ నిరాశ నిస్పృహలు అలుముకున్నాయి. కొందరు నేతలు బహిరంగంగానే బయటపడుతున్నప్పటికీ మరికొందరు మాత్రం లోలోపల మదనపడుతున్నారు. అధికారంలో ఉండేందుకు ఇంకా నాలుగేళ్లు సమయం ఉండటంతో వేచి చూద్దామని ధోరణిలో మరికొందరు నేతలున్నారు. అందుకే తమ రాజకీయ భవిష్యత్ ను గోదారిలో కలపవద్దంటూ పార్టీ నేతలు అధినాయకత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

## టీడీపీ టచ్‌లోకి మరో ఎంపీ

**విజయవాడ :** వైసీపీ నుంచి ఒక్కొక్క నేత పార్టీని వీడి వెళ్లిపోతున్నారు. ముఖ్యమైన నేతలు ఇప్పటికే పార్టీని వదిలివెళ్లిపోవడంతో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం పడిందనే చెప్పాలి. అదే సమయంలో జగన్ వ్యవహార శైలిని నచ్చని మరికొందరు కూడా పార్టీని వీడి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. త్వరలోనే ఒక ముఖ్యనేత కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేత పార్టీకి త్వరలోనే గుడ్ బై చెప్పనున్నారని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. టీడీపీ నేతల ప్రలోభాల వల్ల కావచ్చు. లేదా జగన్ వ్యవహార శైలి ఇక మారదని భావించి పార్టీని వీడటమే మంచిదన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలిసింది. వైసీపీని ఇప్పటికే మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, అవంతి శ్రీనివాస్ లతో పాటు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య కూడా పార్టీని వీడారు. దీంతో పాటు విజయసాయిరెడ్డి కూడా పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. ఇక ఇదే సమయంలో మోపిదేవి వెంకటరమణ నమ్మకమైన నేతగా ఉన్న ఆయన కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యులు నలుగురు రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇక ఎవరూ రాజీనామా చేసే అవకాశం లేదని చెబుతున్నారు. కానీ వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారిపై వరస కేసులు నమోదు అవుతుండటంతో పార్టీని వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. జగన్ ను మానసికంగా దెబ్బకొట్టాలంటే వైసీపీ నుంచి అవసరం లేకపోయినా పార్టీలో తీసుకునేందుకు టీడీపీ సిద్ధమయింది. ఇందులో భాగంగా మరొక రాజ్యసభ సభ్యుడికి గాలం వేసినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యసభ పదవి పొందిన వారిలో ఒకరితో టీడీపీ నేతలు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీలో ఏడుగురు రాజ్యసభ సభ్యులున్నారు. వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. వీరిలో వైవీసుబ్బారెడ్డి జగన్ కు బాబాయి కావడంతో ఆయన బయటకు వెవెళ్లే అవకాశంలేదు. ఆయనకు జగన్ కీలక బాధ్యతలను పార్టీలో అప్పగించే అవకాశాలున్నాయి. ఒక పిల్లి సుభాష్ చంద్రబోస్ జగన్ కు నమ్మకంగా ఉంటున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.